News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :191 | ఖమ్మం | సోమవారం, ఆగస్టు 17, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## విద్యార్థుల గొంతును ఇకపై ఎవరూ అణచలేరు

- 'మోదీ హింసాత్మక పాలనకు ఎదురు నిలిచిన యువత'
- విద్యార్థినుల ధైర్యాన్ని ప్రశంసించిన రాహుల్
- పేపర్ లీకులపై ఆందోళన చేసిన విద్యార్థులకు పోలీసుల వేధింపులంటూ రాహుల్ ఆరోపణలు
- శాంతి, ప్రేమ, హాస్యాన్ని ఆయుధాలుగా చేసుకుని యువత తమ గళాన్ని వినిపించింది.

# కేసీఆర్ సభకు రావాలి.. సూచనలివ్వాలి

- సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నాం
- కేసీఆర్‌తో పాటు వారిద్దరూ సభకు రండి.. సలహాలు ఇవ్వండి
- యువత ఆత్మబలిదానాలు చేసి తెలంగాణ సాధించుకున్నారు
- ఉద్యమ సమయంలో కేసీఆర్ కుటుంబం యువతను రెచ్చగొట్టింది



పరకాల

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట కోసం అహర్నిశలు కష్టపడుతున్నానని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హనుమకొండ జిల్లా పరకాలలో రూ.484 కోట్లతో అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వంద పడకల ఆస్పత్రితో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నామని.. కేసీఆర్ కూడా హాజరై సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. "బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై చర్చిద్దామని కేటీఆర్, హరీశ్‌రావు కోరుతున్నారు. సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నాం. కేసీఆర్‌తో పాటు వారిద్దరూ సభకు రావాలి. కేంద్ర మంత్రిగా, సీఎంగా విధులు నిర్వహించిన కేసీఆర్ అనుభవం, సలహాలు మాకు కావాలి. కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికే ఆదాయం సరిపోతోంది. రోజుకు 18 గంటలు పనిచేస్తున్నాం. ఈ 32 నెలల్లో మూడు రోజులైనా సెలవు తీసుకున్నానా? యువత ఆత్మబలిదానాలు చేసి తెలంగాణ సాధించుకున్నారు. ఉద్యమ సమయంలో వివరాలు 2లో..



## ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యాలపై ప్రభుత్వాలేదే నిర్ణయం

- ప్రభుత్వ ఆర్థిక విధానాల్లో మా జోక్యం పరిమితం
- రైతుబంధు చెల్లించాలన్న సింగిల్ జడ్జి ఉత్తర్వుల రద్దు
- తీర్పు వెలువరించిన హైకోర్టు
- ప్రభుత్వ అపీల్‌కు హైకోర్టు అనుమతి

హైదరాబాద్

ఆర్థిక, సంక్షేమ విధానాలకు సంబంధించిన ప్రభుత్వ నిర్ణయాల్లో ప్రాధాన్యాలను కోర్టులు నిర్ణయించలేవని హైకోర్టు తేల్చి చెప్పింది. ఆర్థిక విధానాల్లో కోర్టుల జోక్యం పరిమితమని, ప్రభుత్వ విధానం ఏకపక్షం, వివక్షాపూరితం, రాజ్యాంగ, చట్టనిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు రుజువైతే తప్ప జోక్యం చేసుకోవాలని స్పష్టం చేసింది. కోవిడ్? 2019 ఖరీఫ్, రబీ సీజన్‌లలో రైతుబంధు పథకం నిధులు విడుదల చేయకపోవడం ప్రభుత్వ విధాన నిర్ణయంలో భాగమేనని పేర్కొంది. బడ్జెట్ కేటాయింపులు లేని మొత్తాన్ని చెల్లించాలంటూ కోర్టు వివరాలు 2లో..



## వందేమాతరం గేయాన్ని కాంగ్రెస్ అవమానించింది

- వారికి క్షమాపణలు చెప్పాలి' అమిత్ షా డిమాండ్
- ప్రజలు, గేయరచయిత బంకించంద్ర ఛటోపాధ్యాయకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- ఓటుబ్యాంకు రాజకీయాల కోసమే వందేమాతరంను కాంగ్రెస్ విస్మరించిందని విమర్శ

## 'నా మిత్రులు నన్ను కలవడానికి వచ్చాయి'

ఎర్రకోటకు వెళ్లే ముందు ఆవులు, నెమళ్లతో మోదీ ముచ్చట్లు

ఎర్రకోటకు బయలుదేరే ముందు జంతు మిత్రులతో ప్రధాని మోదీ ఆత్మీయ క్షణాలు

ఆవులు, నెమళ్లకు ఆహారం అందిస్తూ, వాటితో ముచ్చటించిన ప్రధాని



## వచ్చే వారం నుంచి ఉద్యోగ నోటిఫికేషన్ల జాతర!

- వచ్చే వారం నుంచి వరుసగా ఉద్యోగ నోటిఫికేషన్లు
- పారదర్శకతే లక్ష్యంగా టీజీపీఎస్సీ నియామక ప్రక్రియ
- ప్రతి ఆరు నెలలకు ఒకసారి పోటీ పరీక్షల నిర్వహణకు సర్కార్ ప్లాన్
- ఇప్పటికే 70 వేల ఉద్యోగాల భర్తీ పూర్తి చేశామన్న సీఎం రేవంత్
- వదంతులు నమ్మొద్దని, ప్రిపరేషన్‌పై దృష్టి పెట్టాలని యువతకు సూచన




హైదరాబాద్

తెలంగాణలోని నిరుద్యోగ యువతకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేస్తూ వచ్చే వారం నుంచి వివిధ శాఖల్లోని ఖాళీల భర్తీకి వరుసగా నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ప్రకటించింది. మరోవైపు ప్రభుత్వ శాఖల్లో ఏర్పడే ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేసేందుకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి పోటీ పరీక్షలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరాలు 2లో..




## ప్రధాని చేసిన మేధో నక్సల్స్ వ్యాఖ్యలు విపక్షాలను ఉద్దేశించి కాదు

- నక్సల్స్‌కు మద్దతిచ్చేవారిని, రాజ్యాంగాన్ని తిరస్కరించేవారినే అన్నట్లు వెల్లడి
- ఈ మేరకు ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు
- మోదీపై కాంగ్రెస్ సీనియర్ నేత విమర్శలు

# కల్తీకి చెక్

### ఫుడ్‌సేఫ్టీ, డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌ను కలిపి టీజీ సేఫ్‌గా ఏర్పాటు

- ఫుడ్‌సేఫ్టీ, డ్రగ్స్ కంట్రోల్ శాఖల విలీనం
- టీజీ సేఫ్ కమిషనర్‌గా అవినాష్ మొహంతిని నియమించిన ప్రభుత్వం
- ప్రస్తుతం డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేటివ్ డీజీగా ఉన్న అవినాష్ మొహంతి
- ఫుడ్ సేఫ్టీ ఉల్లంఘనలపై మరింత సమన్వయంతో చర్యలు తీసుకునే దిశలోనే ఈ నిర్ణయం




హైదరాబాద్

తెలంగాణలో ఫుడ్ సేఫ్టీ, డ్రగ్స్ కంట్రోల్ వ్యవస్థలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఆహార కల్తీ, డ్రగ్స్ వ్యాపారంపై ఉక్కుపాదం మోపుతామని స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన మేరకు తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ - టీజీ సేఫ్‌ను ఏర్పాటు చేసింది. ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌ను విలీనం చేసి టీజీ-సేఫ్‌ను ఏర్పాటుచేసిన ప్రభుత్వం, ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం డైరెక్టర్ జనరల్, డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న అవినాష్ మొహంతిని టీజీ-సేఫ్ కమిషనర్‌గా నియమించింది. ఫుడ్ సేఫ్టీ స్టాండ్ యాక్ట్-2026 ప్రకారం టీజీ-సేఫ్ కమిషనర్ అధికారాలు, విధులు నిర్వహించనున్నారు. ఫుడ్ సేఫ్టీ ఉల్లంఘనలపై మరింత సమన్వయంతో చర్యలు తీసుకునే దిశలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం తెలిపింది.

ఆహార కల్తీలకు అడ్డుకట్ట : తెలంగాణ రాష్ట్రంలో నకిలీ, నాణ్యత లేని మందుల అక్రమ రవాణా, విక్రయాలు, హోటళ్లు, దుకాణాల్లో జరిగే ఆహార కల్తీలకు టీజీ సేఫ్ అడ్డుకుంటోంది. టీజీ సేఫ్ పరిధిలో డ్రగ్ అడ్మినిస్ట్రేషన్, ఫుడ్ సేఫ్టీతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్, లీగల్ విభాగాలు సమన్వయంతో పనిచేస్తాయి. అధికార యంత్రాంగం ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నా ఆహార కల్తీ ఆగడం లేదు. ఇంట్లో వండే ఆహార వివరాలు 2లో..

## పార్లమెంట్‌ను అణచివేసి రబ్బర్ స్టాంప్‌గా మార్చలేరు

- ఆ ప్రశ్నలను తిరస్కరించడంపై సీజేపీ ఫైర్
- ప్రజాస్వామ్య పాలనలో 'ప్రశ్నోత్తరాల సమయం' అత్యంత కీలకమైనది
- అడ్డుకోవడం ద్వారా కార్యనిర్వాహక వర్గాన్ని ప్రజల నిఘా నుంచి ప్రభుత్వం రక్షిస్తోంది
- నిరసనల్లో పోలీసుల చర్యల గురించి హోం మంత్రి అమిత్ షా పార్లమెంటును ఉద్దేశించి నేరుగా ఎందుకు మాట్లాడలేదని సౌరవ్ దాస్ ప్రశ్న



## సొంత చెల్లికే న్యాయం చేయలేని వారు..

# 2 కోట్ల మంది ఆడబిడ్డలకు చేస్తారా?: రేవంత్

ములుగు: మేడారంలో వనదేవతలను బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి (=వఋత్ప్ర =వసఎఎ) విమర్శించారు. రామప్ప దేవాలయంతో సమానంగా సమ్మక్క, సారలమ్మ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ములుగు జిల్లాలో సీఎం పర్యటించారు. తొలుత మేడారంలో పర్యటించిన సీఎం.. వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ములుగు చేరుకుని గట్టమ్మ దేవాలయం వద్ద హ్యామ్ రోడ్ల పైలాన్‌ను ఆవిష్కరించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించారు. ములుగు జిల్లాలో రూ.868 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు.

'ఆనాడు పీసీసీ అధ్యక్షుడిగా ములుగు నుంచే పాదయాత్ర మొదలు పెట్టాం. పోరాటానికి, పౌరుషానికి మారుపేరైన సమ్మక్క, సారలమ్మలను దర్శించుకుని పాదయాత్ర చేపట్టాం. ప్రజల సమస్యలు తెలుసుకుని తీరుస్తామని హామీ ఇచ్చాం. మీ ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చాం. మల్లూరు నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి త్వరలోనే నిధులు



మంజూరు చేస్తాం. జంపన్న వాగును కూడా నూటికి నూరు శాతం అభివృద్ధి చేస్తాం. ములుగు ప్రాంత అభివృద్ధికి ఏం కావాలో చెబితే నిధులు మంజూరు చేస్తాం.

**సీతక్కను సొంత ఆడబిడ్డలా..**

రక్తం పంచుకు పుట్టకపోయినా సీతక్కను సొంత ఆడబిడ్డగా చూసుకుంటున్నాం. కొందరు ఆస్తిలో భాగం ఇవ్వాల్సి వస్తుందని సొంత చెల్లినే బయటకు నెట్టారు. సొంత చెల్లికే న్యాయం చేయని వారు.. రాష్ట్రంలోని 2 కోట్ల మంది ఆడబిడ్డలకు న్యాయం చేస్తారా? కుమారుడు దౌర్జన్యం చేస్తుంటే మందలించాల్సిన తండ్రి ఫాంహౌస్‌లో పడుకున్నారు. సొంత బిడ్డను ఇంటి నుంచి బయటకు వెళ్లగొడుతుంటే మౌనంగా ఉన్నారు. కుమారుడు చేసిన నేరంలో తండ్రికి కూడా సగభాగం ఉన్నట్లే. అలాంటి తండ్రీకుమారులు రాష్ట్రానికి పట్టిన శనీశ్వరులు. ఇంకొకరు అఘోరారావు.. అఘోరా పూజలు చేస్తున్నారు. ప్రజలు ఇబ్బందులు పడాలని కోరుకున్నారు. దేవుడు మనవైపు ఉన్నాడు.. వర్షాలు కురిపించాడు.

**రేవంత్ నాయకత్వంలో ములుగు అభివృద్ధి: మంత్రి సీతక్క**

ములుగు అంటే గతంలో అభివృద్ధి లేని ప్రాంతం అనేవారని మంత్రి సీతక్క అన్నారు. సీఎం రేవంత్ నాయకత్వంలో ఈ జిల్లా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. "పదేళ్లు కొట్లాడితే ములుగు జిల్లా ఇచ్చారు. ఏడాదిలో మూడుసార్లు వనదేవతలను దర్శించుకున్న సీఎం రేవంత్. రాష్ట్రంలో ఏ జిల్లాకూ ఇవ్వనన్ని ఇందిరమ్మ ఇళ్లు ములుగు జిల్లాకు ఇచ్చారు" అని చెప్పారు.

## పాతబస్తీలో మెట్రో కోసం ముమ్మరంగా భూసేకరణ

# పలు భవనాలు, మళ్గీలు కూల్చివేత

పాతబస్తీలో మెట్రో విస్తరణలో భాగంగా ప్రభుత్వం పలు భవనాలను కూల్చివేసింది. ఈ భూసేకరణలో కొన్ని మార్పులు వస్తున్నాయంటూ పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంటనే కోర్టులో పిటిషన్? వేశారు. అప్పటినుంచి ఈ వివాదం కొనసాగుతుండగా తాజాగా దీనిని విచారించిన హైకోర్టు అనుమతులు ఇచ్చింది. దాంతో ప్రభుత్వం భూసేకరణ చేపట్టింది. దాంట్లో భాగంగా పాతబస్తీలోని పలు ప్రాంతాల్లో ఉన్న భవనాలు, మళ్గీలు కూల్చివేశారు. దానికి పరిహారం కూడా చెల్లిస్తున్నారు.

**ఏడున్నర కిలోమీటర్ల మేర రహదారి విస్తరణ**

మెట్రో రైలు ప్రాజెక్టు పనులకు అడ్డంకులు తొలగిపోవటంతో పాతనగరంలోని ఇమ్లీబన్? ఎంజీబీఎస్? నుంచి దారుల్?షిఫా, మీర్?చౌక్?, అలిజాకోట్ల, హరిబౌలి, శాలిబండ మీదుగా ఫలక్?నుమా వరకు మొత్తం ఏడున్నర కిలోమీటర్ల మేర రహదారి విస్తరణకు వందడుగులకు పైగా భూసేకరణ చేపట్టారు. ఆరేడు వందలకు పైగా భవనాలు, మళ్గీలు కూల్చివేసి పరిహారం చెల్లిస్తున్నారు.

**కొంతమేరకు భూసేకరణలో మినహాయింపు**

దారుల్?షిఫాలో నిజాం పాలనలో మున్షీగా పనిచేసిన వ్యక్తి, రోటీ షాపును నడిపేవారు. అయితే రోడ్డు విస్తరణలో భాగంగా ఆ షాపును సైతం తొలగించారు. కొంతమంది వ్యాపారులు ఉపాధి కోల్పోకుండా మళ్గీలను కొనసాగించేందుకు కొంత స్థలం అవసరమని అధికారులను కోరారు. వారికి రెండు, మూడడుగుల వెడల్పుతో భూసేకరణలో మినహాయింపు ఇచ్చారు.

**అభ్యంతరాలతో ఆగిన భూసేకరణ**

కుడివైపుతో పోల్చితే ఎడమవైపు అధికంగా భూసేకరణ జరిగిందనే విషయాన్ని సవాల్? చేస్తూ గతంలో మహ్మద్



రవూఫ్ సహా మరో ఏడుగురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసును విచారించిన సింగిల్? జడ్జి గతేడాది జనవరిలో స్టే విధించారు. ఈ స్టేను ఎత్తివేయాలని ప్రభుత్వం మధ్యంతర పిటిషన్? వేసింది. దీనిని హైకోర్టు విచారించి భూసేకరణ ప్రక్రియతోపాటు మెట్రోరైలు ప్రాజెక్టు పనులు కొనసాగించొచ్చంటూ స్పష్టం చేసింది.

**పరిహారంలో కొనసాగుతున్న జాప్యం**

శాలిబండకు చెందిన సునీల్ శ్రీవాత్సవ్ బంగారు ఆభరణాల యజమానుల సంఘం ప్రతినిధి. ఆయనకు ఉన్న మళ్గీ స్థలం శాలిబండలో రోడ్డు విస్తరణలో భాగంగా కోల్పోయారు. అధికారులు చేపట్టిన భూసేకరణలో భాగంగా స్థలం విలువను పరిగణనలోకి తీసుకుని ప్రాంతాల వారీగా నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నారు. పాతబస్తీలోని కాలి కబర్‌కు చెందిన మహమ్మద్ ఉస్మాన్ ఖురేషి స్థలాన్ని సేకరించారు. భూసేకరణకు సంబంధించి అతనికి దాదాపు రూ.37 కోట్ల నష్టపరిహారం రావాల్సి ఉంది. కానీ ఈ విషయంలో అధికారులు జాప్యం చేస్తున్నారని తెలిపారు.

## రేవంతక్ కు బ్రదర్స్ సెగ...

# సైలెంట్ మోడ్ లో పార్టీ లీడర్స్

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నియమితులైన నాటి నుంచి భారత రాష్ట్రపతి ఎదురు దాడి చేస్తూనే ఉంది. రేవంత్ రెడ్డి లక్ష్యంగా చేసుకొని విమర్శలు.. ఆరోపణలు.. సొంత మీడియాలో కథనాలు.. ఇవన్నీ గులాబీ పార్టీకి పరిపాటిగా మారిపోయాయి. చివరికి రేవంత్ సోదరుల విషయంలో కూడా గులాబీ పార్టీ ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. రేవంత్ సోదరులను లక్ష్యంగా చేసుకొని గులాబీ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. తద్వారా ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.రేవంత్ సోదరుల మీద గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఆ పార్టీ సీనియర్ నాయకుడు హరీష్ రావు పక్క వ్యూహాలతో ముందుకు వెళ్తున్నారు. రేవంత్ సోదరులు తిరుపతిరెడ్డి.. కొండల్ రెడ్డి భూ దందాలకు పాల్పడుతున్నారని.. ప్రభుత్వం వారికి ఆయాచితంగా భూములు కేటాయిస్తోందని.. వందల కోట్ల విలువైన భూములు అతి తక్కువ ధరకే వారిద్దరికీ లభిస్తున్నాయని కేటీఆర్.. హరీష్ రావు ఆరోపిస్తున్నారు.కొండల్ రెడ్డి వ్యాపారం చేస్తుంటారు. తిరుపతి రెడ్డి కొడంగల్ నియోజకవర్గం సంబంధించిన వ్యవహారాలు చూస్తూ ఉంటారు.. తాజాగా తెలంగాణ ప్రభుత్వం టెస్స రాక్ అనే కంపెనీకి భూములు కేటాయించింది. అత్యంత విలువైన భూములను ఏ కంపెనీకి ప్రభుత్వం అప్పనంగా కట్టబెట్టిందని.. ఈ కంపెనీ కొండల్ రెడ్డికి జేబు సంస్థ అని గులాబీ పార్టీ ఆరోపణలు చేస్తుంది. రేవంత్ రెడ్డి తన ముఖ్యమంత్రి అధికారాన్ని ఉపయోగించి.. తన సోదరుడికి భారీగా భూములు కేటాయించారని గులాబీ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఇలాంటి కుంభకోణాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీకి



ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని గులాబీ పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.వాస్తవానికి ఇటువంటి ఆరోపణలను తిట్టుకోవాల్సిన కాంగ్రెస్ పార్టీ నిశ్శబ్దంగా ఉంటుంది. ఈ వివాదం మీద కాంగ్రెస్ పార్టీ లో ఉన్న సీనియర్ నాయకులు.. మంత్రులు పెద్దగా స్పందించడం లేదు.. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాత్రమే ఈ వ్యవహారం మీద మాట్లాడుతున్నారు. ప్రభుత్వాన్ని కాస్తలో కాస్త రక్షించే పని చేస్తున్నారు.. భూముల కేటాయింపు.. పారిశ్రామిక విధానం.. చట్టబద్ధమైన నిబంధనలు.. ఇలా అన్ని పాటించి కేటాయింపులు జరిపినట్టు ఆయన వివరిస్తున్నారు. గతంలో గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎటువంటి నిబంధనలు అయితే పాటించారో.. వాటి ఆధారంగానే భూములు కేటాయించామని.. ఇందులో ఎటువంటి మోసం లేదని ఆయన క్లారిటీ ఇస్తున్నారు. వాస్తవానికి ప్రభుత్వం భూములు ఇచ్చినప్పుడు వాటిని పారిశ్రామిక అవసరాల కోసం మాత్రమే ఉపయోగించాలి. కర్మా గారాల నిర్మాణం మాత్రమే అందులో చేపట్టాలి. అలా కాకుండా అందులో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తే ఊరుకోకూడదు. కానీ ఈ విషయాన్ని బలంగా తీసుకెళ్లడంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విఫలమవుతున్నారు.. ఆ భూముల్లో కుంభకోణానికి పాల్పడే ఆస్కారం లేదనే విషయాన్ని బయటకు చెప్పడంలో అధికార పార్టీ నేతలు విఫలమవుతున్నారు.గులాబీ పార్టీ నేతలు ఆరోపిస్తున్నట్టుగా ఆ కంపెనీకి.. కొండల్ రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని చెప్పడంలో కాంగ్రెస్ నాయకులు విఫలమవుతున్నారు. ఇదే నేపథ్యంలో గులాబీ పార్టీ తీవ్రస్థాయిలో రెచ్చిపోతుంది. కొండ రెడ్డి పేరును పదేపదే ప్రస్తావిస్తూ రేవంత్ రెడ్డి ఇమేజ్ ను డ్యామేజ్ చేస్తోంది. అయితే ఇక్కడ కాంగ్రెస్ పార్టీ కేవలం కొన్ని విషయాల గురించి మాత్రమే మాట్లాడుతోంది. అసలు ఈ కంపెనీ వెనుక కొండల్ రెడ్డి లేడు అనే విషయం మీద క్లారిటీ ఇవ్వలేకపోతోంది. మొత్తంగా ఈ వ్యవహారం ద్వారా గులాబీ పార్టీ గట్టిగానే పొలిటికల్ మైలేజ్ సాధించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ముఖ్యమంత్రి మీద నెగిటివిటీని స్ప్రెడ్ చేయడం.. రేవంత్ రెడ్డి కుటుంబం అవినీతిమయమైన కుటుంబం అని ప్రజల్లోకి తీసుకెళ్లడం.. రకరకాల డాక్యుమెంట్లను ప్రజల ముందు పెట్టడం వంటి వాటి ద్వారా గులాబీ పార్టీ లబ్ధి పొందుతోంది. అయితే ఇటువంటి వాటికి కాంగ్రెస్ పార్టీ గట్టిగా కౌంటర్ ఇవ్వకపోవడంతో గులాబీ పార్టీ చేస్తున్న ఆరోపణలు నిజమని చాలామంది నమ్ముతున్నారు. దీర్ఘకాలంలో ఇటువంటి సంఘటనలు ప్రభుత్వానికి చెడ్డ పేరు మాత్రమే కాదు.. అవసరమైతే అధికారానికి దూరంగా కూడా ఉంచుతాయి. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా మేలుకోకపోతే ఇక అంతే సంగతులు.

### కేసీఆర్ సభకు రావాలి.. సూచనలివ్వాలి

-మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ కుటుంబం యువతను రెచ్చగొట్టింది. ఇటీవల తెలంగాణ భవన్‌లో చేపట్టిన రక్తదాన కార్యక్రమంలో కేటీఆర్, హరీశ్‌రావు ఒక్క చుక్క రక్తం ఇవ్వలేదు. బీఆర్ఎస్ కార్యకర్తలు రక్తం ఇస్తే.. అమ్ముకుని రూ.కోట్లు సంపాదించారు.

**నిరుద్యోగుల కోసం నేనున్నా..**

నిరుద్యోగులు ధర్నాలు, ర్యాలీలు చేసి సమయం వృథా చేసుకోకండి. ధర్నాల్లో పాల్గొంటే కేసులతో భవిష్యత్ నాశనమవుతుంది. నిరుద్యోగుల కోసం నేనున్నా. మీకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తా. కేసీఆర్.. 'ఫ్యామిలీ జస్టిస్' చేస్తే.. నేను సోషల్ జస్టిస్ చేశాను. కేసీఆర్ సీఎం అయితే ఆయన కుటుంబానికే లాభం.. నేను ముఖ్యమంత్రి అయితే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది" అని రేవంత్ అన్నారు.

### కల్తీకి చెక్

-మొదటిపేజీ తరువాయి

పదార్థాలే కాదు హోటళ్లలో కూడా కల్తీ బయటపడుతోంది. ఇటీవల కొన్ని హోటళ్లలో నాలుగైదు రోజులుగా నిల్వ చేసిన మటన్, చికెన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీటన్నింటికీ ప్రజల నిర్లక్ష్యం కూడా కొంత కారణం అవుతోంది. ఇటీవల హైదరాబాద్ కాటేదాన్ కేంద్రంగా సాగుతున్న మసాలాల కల్తీ రాకెట్‌ను హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైలెన్స్ టీం బయటపెట్టింది. హైదరాబాద్‌కు చెందిన ముగ్గురు ప్రధాన నిందితులను అరెస్టు చేసి, ఏకంగా 25,300 కిలోల కల్తీ మసాలా దినుసులను స్వాధీనం చేసుకుంది. హైదరాబాద్ నగరంలో పుట్టగొడుగుల్లా కల్తీ ఆహారం పదార్థాల తయారీ కేంద్రాలు వెలిశాయని వీటిపై ఉక్కుపాదం మోపేందుకే సీపీ సజ్జనార్ సూచనతో 'హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైలెన్స్ టీమ్' (ఎ-ఖీూూా) ఏర్పాటు చేశారు. దానితో పాటు టీజీ సేఫ్?ను సైతం ఏర్పాటు చేశారు.

ఆహార భద్రతా ప్రమాణాల చట్టం-2006 : స్వాతంత్ర్యం తర్వాత దేశవ్యాప్తంగా ఏకీకృత ఆహార ప్రమాణాలను నిర్దేశించేందుకు ప్రవేశపెట్టిన ఆహార కల్తీ నిరోధక చట్టం-1954 స్థానంలో ప్రవేశపెట్టిన ఆహార కల్తీ నిరోధక చట్టం-2006 ఎఫ్?ఎస్?ఎస్?ఏఐ వంటి సంస్థల ఏర్పాటుకు తోడ్పాటును అందించింది. అధికారులకు తనిఖీలు, నమూనాల సేకరణకు చట్టపరమైన అధికారాలను ఇచ్చింది. అయితే ప్రస్తుతం ఉన్న సవాళ్లను తట్టుకునేందుకు ఈ చట్ట పరిధి సరిపోవడం లేదు. అందువల్ల ఆహార భద్రతా ప్రమాణాల చట్టం-2006ను యథాతథంగా కొనసాగిస్తూనే సంఘటిత రూపం దాల్చిన తీవ్రమైన కేసుల్లో నేర న్యాయవ్యవస్థను మరింత బలంగా అనుసంధానం చేయాలి. డబ్బులకు ఆశపడి విషపూరిత పదార్థాలను ఆహారంలో కలిపి ప్రజల ప్రాణాలను పణంగా పెట్టే కల్తీదారులను కేవలం నాణ్యతా ప్రమాణాల్లో స్వల్ప లోపాలకు బాధ్యులైన సాధారణ విక్రేతలతో చూడరాదు. అందుకు చట్టాలను పటిష్ఠం చేసి కల్తీదారులకు కఠిన శిక్షలు పడేలా చేయాలి.

### ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యాలపై ప్రభుత్వాలేదే నిర్ణయం

-మొదటిపేజీ తరువాయి

ఆదేశాలు జారీ చేయలేదని పేర్కొంది. 2019 రబీ, ఖరీఫ్ సీజన్‌లో నిలిపివేసిన రైతుబంధు సొమ్ము చెల్లించాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది.

**ప్రభుత్వం హైకోర్టులో అప్పీలు దాఖలు**

కొవిడ్ సమయంలో 2019లో ఖరీఫ్, రబీ సీజన్‌లకు రైతుబంధు చెల్లించకపోవడాన్ని సవాలు చేస్తూ ఖమ్మం జిల్లా తల్లాడ మండలం తల్లాడ, తెలగారం గ్రామాలకు చెందిన టి.వెంకటనారాయణ మరో నలుగురు రైతులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన సింగిల్ జడ్జి రైతుబంధు చెల్లించాలంటూ ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ప్రభుత్వం హైకోర్టులో అప్పీలు దాఖలు చేసింది. అప్పీలుపై విచారించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పు వెలువరించింది.

**ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యాలపై ప్రభుత్వాలేదే నిర్ణయం**

కొవిడ్ సమయంలో తక్కువ విస్తీర్ణం ఉన్న రైతులకు ప్రాధాన్యం ఇచ్చినట్లు ప్రభుత్వం సమర్పించిన వివరాల ద్వారా స్పష్టమవుతోందని ధర్మాసనం తెలిపింది. 2019 వానా కాలంలో 1.42 లక్షల మంది రైతులకు రూ.850.82 కోట్లు, యాసంగిలో 9.46 లక్షల మందికి రూ.2132.95 కోట్లు నిధులు విడుదల చేయలేదని స్పష్టం చేసింది. అయితే దీన్ని ఆధారంగా పిటిషనర్లు మాత్రమే ప్రత్యేకంగా వివక్షకు గురయ్యారని చెప్పడానికి ఎలాంటి ఆధారాలు లేవు అని ధర్మాసనం పేర్కొంది. ప్రభుత్వ నిధుల కేటాయింపులపై న్యాయ సమీక్ష పరిధిని సుప్రీంకోర్టు గతంలో స్పష్టం చేసిందని, ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యాలు, నిధుల లభ్యతవంటి అంశాలను ప్రభుత్వాలే నిర్ణయించాల్సి ఉంటుందని, కోర్టులు కాదని తేల్చిచెప్పిందని గుర్తు చేసింది. రైతుబంధు కింద నిధులు విడుదల చేయాలన్న సింగిల్ జడ్జి ఉత్తర్వులు రద్దుచేస్తూ ప్రభుత్వ అప్పీలును అనుమతించింది.

### వచ్చే వారం నుంచి ఉద్యోగ నోటిఫికేషన్ల జాతర!

-మొదటిపేజీ తరువాయి

హామీ ఇచ్చారు. ఈ రెండు కీలక ప్రకటనలతో ఉద్యోగార్థుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. నిన్న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా టీజీపీఎస్సీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఛైర్మన్ బుర్రా వెంకటేశం మాట్లాడారు. నియామక ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. చిన్న పొరపాటు జరిగినా వేలాది మంది అభ్యర్థుల భవిష్యత్తుపై ప్రభావం పడుతుందని, అందుకే ప్రతి దశలోనూ అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తామని తెలిపారు. ప్రశ్నాపత్రాల రూపకల్పన నుంచి మూల్యాంకనం వరకు అన్ని ప్రక్రియల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, పొరపాట్లకు తావులేని వ్యవస్థను రూపొందిస్తున్నట్లు వివరించారు. ఇదే సమయంలో సంగారెడ్డిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సుమారు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని గుర్తుచేశారు. ఇటీవల మరో 10 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చామన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఏర్పడే ఖాళీలను గుర్తించి, ప్రతీ ఆరు నెలలకు ఒకసారి నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు నిర్వహించేలా పటిష్టమైన విధానాన్ని తీసుకొస్తామని ప్రకటించారు. ఉద్యోగాల భర్తీ బాధ్యత ప్రభుత్వానిదేనని, నిరుద్యోగ యువత ఎలాంటి వదంతులను నమ్మకుండా పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. టీజీపీఎస్సీ, ప్రభుత్వం నుంచి వచ్చిన ఈ స్పష్టమైన హామీలతో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతలో ఉత్సాహం నెలకొంది.

### ప్రధాని నరేంద్ర మోదీకి మంత్రి పొన్నం లేఖ

**హైదరాబాద్:** 2027 జనాభా లెక్కల్లో ఓబీసీలకు ప్రత్యేక కేటగిరీ ఏర్పాటు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ప్రధానికి లేఖ రాశారు పొన్నం. ' ఓబీసీ, ఎస్ఈబీసీల సమగ్ర కులగణకు ప్రత్యేక విధానం రూపొందించాలి. ఎస్సీ, ఎస్టీలతో పాటు ఓబీసీలకు ప్రశ్నావళిలో



ప్రత్యేక కేటగిరి చేర్చాలి. ప్రతి కులం, సముదాయానికి డిజిటల్ కోడ్‌లు కేటాయించాలి. కులగణనలో బీసీల సమాచారాన్ని సేకరించాలి. బీసీల లెక్కలు తేలితేనే సామాజిక న్యాయం జరుగుతుంది. ాజుజజ-2011లో ఎదురైన కులపేర్ల సమస్యలు 2027 జనాభా లెక్కల్లో పునరావృతం కాకూడదు. రాష్ట్రాల వారీగా మాస్టర్ కుల డైరెక్టరీ.. ప్రతి కులం, సముదాయానికి డిజిటల్ కోడ్‌లు ఇవ్వాలి. స్థానిక, వివాదాస్పద కులపేర్ల నమోదుకు ప్రత్యేక ధృవీకరణ విధానం ఉండాలి. వ్యక్తి స్వయంగా ప్రకటించిన కులం, అధికారిక వర్గీకరణ రెండింటినీ డేటాలో భద్రపరచాలి. తెలంగాణ ాజుజూాజ సర్వే అనుభవాలను 2027 జనాభా లెక్కల రూపకల్పనలో పరిగణనలోకి తీసుకోవాలి' అని లేఖలో పేర్కొన్నారు.

## సద్గురు శబరిమాత అఖండ జ్యోతి కార్యక్రమానికి హాజరైన బలరాం జాదవ్



**బోథ్. సి కె న్యూస్ :**బోథ్ మండలం కనుగుట్ట గ్రామంలో నాలుగు రోజుల క్రితం ప్రారంభమైన శ్రీ సద్గురు శబరిమాత అఖండ జ్యోతి కార్యక్రమానికి రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా తౌలుత శబరిమాత ఆశ్రమంలో అమ్మవారిని, అఖండ జ్యోతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.

అనంతరం బలరాం జాదవ్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం శబరిమాత భక్తులు పెద్ద సంఖ్యలో అఖండ జ్యోతి కార్యక్రమంలో పాల్గొంటూ, మన ప్రాంత ప్రజలు భక్తి మార్గంలో నడవడానికి, ధర్మం వైపు పయనించడానికి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఇందుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలంటే భక్తి మార్గమే సరైన మార్గమని బలరాం జాదవ్ అన్నారు. రాబోయే రోజుల్లో భక్తి, ధర్మం, సత్యం ఆధారంగా దేశం మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల అనిత, ఉప సర్పంచ్ కుమ్మరి మల్లయ్య, మరియు గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నకిలీ ఏజెన్సీ సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఉద్యోగం..?

- నకిలీ విద్యార్హత సర్టిఫికెట్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు
- విచారణకు ఆదేశాలిచ్చినా.. జాప్యంపై ఫిర్యాదుదారుడి అసంతృప్తి
- గిరిజన గురుకుల ఉపాధ్యాయురాలిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్



**సి కె న్యూస్ గూడూరు ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా గూడూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో గతంలో పనిచేసి, ప్రస్తుతం దామరవంచ గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న బాధితురాలిపై నకిలీ ఏజెన్సీ సర్టిఫికెట్, హిందీ పండిట్ శిక్షణ ధ్రువపత్రం సమర్పించారనే ఆరోపణలు ఉన్నాయని, వాటిపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను నిగ్గ తేల్చాలని ఎన్‌టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ రామన్న నాయక్ డిమాండ్ చేశారు.

ఈ వ్యవహారంపై గతంలో తాను సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు రామన్న నాయక్ తెలిపారు. తన ఫిర్యాదుపై అధికారులు విచారణకు ఆదేశించిన విషయాన్ని సంబంధిత అధికారిక ఉత్తర్వులు స్పష్టం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

జూలై 27, 2026న జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుంచి జారీ అయిన లేఖలో,సదరు ఉపాధ్యాయురాలు 2009లో కేజీబీవీ గూడూరులో సి ఆర్ టీ (హిందీ)గా నియమితులైనట్లు పేర్కొంటూ, ఆమె సమర్పించినట్లు ఆరోపణలు ఉన్న ఏజెన్సీ సర్టిఫికెట్‌పై సమగ్ర విచారణ చేపట్టాలని ఐ టి డి ఏ ఏటూరునాగారం ప్రాజెక్ట్ అధికారిని కోరారు. విచారణ అనంతరం నివేదికను ఫిర్యాదుదారుడికి అందజేయడంతో పాటు సంబంధిత కార్యాలయానికి కూడా పంపాలని సూచించారు.

అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం నుంచి ఆగస్టు 2026లో జారీ చేసిన ఉత్తర్వుల్లోనూ బాధితురాలుకు సంబంధించిన ఏజెన్సీ సర్టిఫికెట్, హిందీ పండిట్ ట్రైనింగ్ సర్టిఫికెట్ అసలుదనంపై విచారణ జరిపి వాస్తవ నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

విచారణలో భాగంగా ఏజెన్సీ సర్టిఫికెట్ అసలుదనం, హిందీ పండిట్ ట్రైనింగ్ సర్టిఫికెట్ చెల్లుబాటు, సర్టిఫికెట్లను జారీ చేసిన సంస్థలు లేదా అధికారుల వివరాలు, నియామక ప్రక్రియ, విద్యార్హతలు, సర్వీస్ రికార్డులు తదితర అంశాలను పరిశీలించాలని అధికారులు స్పష్టంగా సూచించారు.

అయితే విచారణకు ఆదేశాలు జారీ అయినప్పటికీ ఇప్పటివరకు పూర్తి స్థాయి వాస్తవ నివేదిక వెల్లడించకపోవడంపై ఫిర్యాదుదారుడు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత సర్టిఫికెట్లు నిజమైనవా? నకిలీవా? అనే విషయాన్ని వాటిని జారీ చేసిన సంస్థలు, సంబంధిత అధికారుల ద్వారా అధికారికంగా ధృవీకరించాలని ఆయన కోరుతున్నారు.

విచారణలో సర్టిఫికెట్లు నకిలీవని తేలితే సంబంధిత ఉద్యోగిపై నిబంధనల ప్రకారం శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రామన్న నాయక్ డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వానికి నష్టం జరిగినట్లు తేలితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ వ్యవహారంపై ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా సమగ్ర విచారణ నిర్వహించి, వాస్తవాలను ప్రజల ముందుంచడంతో పాటు విచారణ తుది నివేదికను ఫిర్యాదుదారుడికి అందజేయాలని రామన్న నాయక్ కోరారు.ఎ

### నూతన వధూవరులను ఆశీర్వదించిన అలంపూర్ శాసనసభ్యులు విజయుడు

- గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి
- బాసు హనుమంతు నాయుడు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కృష్ణ ఫంక్షన్ హాల్ నందు జరిగిన మిట్టదొడ్డి గ్రామానికి చెందిన మాల రాజు కుమార్తె వివాహ వేడుకకు హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి, ఆశీర్వదించి,హార్దిక శుభాకాంక్షలు తెలిపారు....

వీరి వెంట,మున్సిపల్ వైస్ చైర్మన్ మాల నరసింహులు,రాజు నాయుడు,యు.తిరుమలేష్, నాగరాజు శెట్టి,మద్దిలేటి, ఉరుకుంద శెట్టి, వీరేష్, రాజు, నరసింహులు,గోవిందు మరియు నాయకులు తదితరులు ఉన్నారు.....

## సోషల్ మీడియానే మన ఆయుధం.. ప్రతి పోస్ట్ బీసీల్లో చైతన్యం నింపాలి

- పార్టీకి ఇంధనం సోషల్ మీడియా విభాగమే
- మిమ్మల్ని ఇబ్బంది పెడితే గంటలో అక్కడుంటా
- బలమైన లీగల్ సెల్ మన వెంటుంది
- మండల స్థాయి సోషల్ మీడియా టీం బలోపేతం చేయాలి
- సోషల్ మీడియా విభాగంతో పార్టీ చీఫ్ తీన్మార్ మల్లన్న



**సి కె న్యూస్ ప్రతినిది హైదరాబాద్:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) విస్తరణలో సోషల్ మీడియా విభాగం కీలక పాత్ర పోషించాలని పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపునిచ్చారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ ఆకుల మనోజ్ ఆధ్వర్యంలో పార్టీ సోషల్ మీడియా వారియర్స్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా కార్యకర్తలకు పార్టీ భవిష్యత్ కార్యాచరణపై మల్లన్న దిశానిర్దేశం చేశారు.

"సోషల్ మీడియానే మన ఆయుధం.. ప్రతి పోస్ట్ బీసీల్లో చైతన్యం నింపాలి" అని మల్లన్న స్పష్టం చేశారు. పార్టీ సిద్ధాంతాలు, బీసీల రాజ్యాధికార లక్ష్యం, ప్రజా సమస్యలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత సోషల్ మీడియా వారియర్స్‌పై ఉందన్నారు. సోషల్ మీడియా విభాగం పార్టీకి ఇంధనం లాంటిదని, ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేస్తే పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయవచ్చని అన్నారు.

**మండల స్థాయి సోషల్ మీడియా బలోపేతమే లక్ష్యం**

ప్రతి మండలంలో సోషల్ మీడియా బృందాలను ఏర్పాటు చేసి, గ్రామస్థాయి వరకు పార్టీ కార్యకలాపాలను విస్తరించాలని మల్లన్న సూచించారు. కేవలం పోస్టులు చేయడం కాకుండా ప్రజల సమస్యలను గుర్తించి, వాటిపై అవగాహన కల్పించేలా సోషల్ మీడియాను వేదికగా ఉపయోగించుకోవాలని అన్నారు.

"ప్రతి పోస్ట్ ఒక ఉద్యమానికి బీజం కావాలి.. ప్రతి వీడియో బీసీల్లో చైతన్యాన్ని రగిలించాలి" అని పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలకు సూచించారు.

**ఇబ్బంది వస్తే గంటల్లో అక్కడుంటా**

సోషల్ మీడియా వారియర్స్‌కు పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని మల్లన్న భరోసా ఇచ్చారు. రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ ఆకుల మనోజ్ అన్ని వేళలా కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని, ఎలాంటి సలహాలు, సూచనలు లేదా సమస్యలు ఎదురైనా ముందుగా ఆయనను సంప్రదించాలని సూచించారు."మిమ్మల్ని ఎవరైనా ఇబ్బంది పెడితే గంటల్లో అక్కడుంటానని, మన కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని,అవసరమైతే నేరుగా నాకే ఫోన్ చేయండి" అని మల్లన్న స్పష్టం చేశారు.సోషల్ మీడియా కార్యకర్తలపై ఎలాంటి తప్పుడు కేసులు, బెదిరింపులు, వేధింపులు జరిగినా పార్టీ వారికి అండగా నిలుస్తుందని తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు. సోషల్ మీడియా విభాగానికి అనుసంధానంగా బలమైన లీగల్ సెల్‌ను ఏర్పాటు చేశామని, ప్రతి కార్యకర్తకు న్యాయపరమైన రక్షణ కల్పించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.చట్టపరమైన ఇబ్బందులు వస్తే లీగల్ సెల్ అండగా ఉంటుందని,అవసరమైతే నేనే స్వయంగా రంగంలోకి దిగుతా" అని మల్లన్న భరోసా ఇచ్చారు.

**సెప్టెంబర్ 17 నుంచి పాదయాత్ర**

బీసీల రాజ్యాధికారం, సామాజిక న్యాయం లక్ష్యంగా సెప్టెంబర్ 17వ తేదీ నుంచి పాదయాత్ర ప్రారంభించనున్నట్లు మల్లన్న ఈ సందర్భంగా వెల్లడించారు. పాదయాత్రతో పాటు పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ ఆకుల మనోజ్ మాట్లాడుతూ.. పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న ఇచ్చిన దిశానిర్దేశంతో మండల, నియోజకవర్గ స్థాయిల్లో సోషల్ మీడియా వ్యవస్థను మరింత పటిష్టం చేస్తామని తెలిపారు. ప్రతి సోషల్ మీడియా వారియర్ పార్టీ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా సౌత్ కన్వీనర్ మార్తా శ్రీనివాస్,ఉమ్మడి జిల్లాల కన్వీనర్లు హర్ష,శ్రీకాంత్,సత్యనారాయణరాజు, సాయి చరణ్ పటేల్,నాంపల్లి జగన్,లతీఫ్ తో పాటు జిల్లా కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు

## మాదాపూర్‌లో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



**ఇచ్చోడ. సి కె న్యూస్....**

సర్పంచ్ షేక్ ఇమ్రాన్ షాదుల్లాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆడే గజేందర్

ఇచ్చోడ మండలంలోని మాదాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాదాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ షేక్ ఇమ్రాన్ షాదుల్లా గారి ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొని వారి జన్మదినం సందర్భంగా ఇచ్చోడ మండల దీూా2 మరియు దీూా2 సూపర్వైజర్ లకు వాచీలు అందించారు

అనంతరం సర్పంచ్ షేక్ ఇమ్రాన్ షాదుల్లా జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆయనకు శాలువా కప్పి, కేక్ కట్ చేసి,పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ భవనాలు ఎంతో కీలకమని అన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావాలంటే మౌలిక వసతుల అభివృద్ధి అవసరమని పేర్కొన్నారు. మాదాపూర్ గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు

ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్యాం నారాయణ రెడ్డి, ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్యవతి కోటేశ్వర్, సర్పంచ్లు బొడ్డు దత్తత్రి,విఠల్, షామిమ్ యూసఫ్, యాదవ్ రావు, గక్వాడ్ జైపాల్, భీంరావు, సుప్రియ సుధాకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ జాహిద్ మొహియుద్దీన్, ప్రవీణ్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు మాధవ్ పటేల్, లక్ష్మారెడ్డి, డీసీసీ కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, మైనారిటీ నియోజకవర్గ చైర్మన్ ముస్తఫా, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తూరి లక్ష్మణ్,మాజీ ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ అనుపట్ల సంజీవ్ కుమార్,మాజీ బోథ్ అసెంబ్లీ అధికార ప్రతినిధి యండి సద్దాం,నడికుంట ఆశన్న,మహబూబ్, మజీద్ ఖాన్,ఫరూఖ్,జైపాల్,చోలే ప్రభాకర్, ప్రవీణ్ పాటిల్,అబ్దుల్.రషీద్, సాదిక్, మధుకర్,వినాయక్ ఏఐటియుసి మండల అధ్యక్షుడు కోటేష్,జగదీష్,గౌసోదీన్,బొజ్జ రవి, గంగారం,శివాజీ, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు

## ధర్మాపురం అధికార పార్టీ కాంగ్రెస్ ఏడవ వార్డు మెంబర్ హైమావతి ఇంటిపై దాడి



**సి కె న్యూస్ ఆగస్టు 16 ఆదివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**ధర్మసాగర్ మండలం స్థానిక ధర్మపురం గ్రామంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఏడవ వార్డ్ మెంబర్ హైమావతి ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కాయిత హైమావతి భర్త కాయిత కృష్ణ విలేకరులతో మాట్లాడుతూ నాపై అమానుషంగా మా యాదవ్ కుటుంబానికి చెందిన మేకల సాంబరాజు అడ్వకేట్, అతని తమ్ముళ్లు, కొడుకులు, వారి పేర్లు మేకల మహేందర్, మేకల సుభాష్ యాదవు సంఘ పెద్ద ,మేకల నరేందర్, మేకల సుమంతు ,మేకల సుధీర్ గుండగాండ్లను తీసుకువచ్చి వీరు 13వ తారీకు 11 గంటలు రాత్రి సమయంలో నా ఇంటి పైకి వచ్చి, నన్ను, నా భార్యని నా అన్నను నా కుమారుడిని కట్టెలతో కొట్టి, రక్తం వెళ్లేటట్లు చేసి, మమ్మల్ని లేవ లేకుండా కర్రలతో రాళ్లతో కొట్టినారు.నా తల్లిని కూడా క్రింద పడవేసి కొట్టినారు.వారి నుండి నేను నా ఇంటి నుండి తప్పించుకొని పారిపోయిన నా ప్రాణాన్ని కాపాడుకున్నాను.అటు తరువాత ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేసి నాను పోలీసులు వచ్చినారు.సాక్షాదారాలతో కేసు రాసుకొని వెళ్ళినారు.నాకు మా యాదవ్ కుటుంబం కి చెందిన మొదట ఏ పేర్లు చెప్పినాను వారితో నాకు ప్రాణభయం ఉంది ప్రభుత్వ అధికారులు, విలేకరులు నాకు న్యాయం చేయమని, వారిపై కఠిన శిక్ష వేయాలని అంటూ, నేను ఉదయం కానీ ,సాయంత్రం కానీ ఊరిలో తిరగాలంటే చాలా భయభ్రాంతులకు గురవుతున్నాను. మీరైనా నాకు సహాయం చేసి నన్ను నా కుటుంబాన్ని రక్షించగలరని కోరుతున్నాను, వీరు నామీద దాడి ఎందుకు చేశారో అర్థం కావడం లేదు నా భార్య ఏడో వార్డు మెంబర్ అవడంతో మా యాదవ కుటుంబంలో ఓర్చుకోలేనితనం ఉన్నందున మా ఇంటి పైకి దాడికి వచ్చినారని ,నన్ను కొట్టినప్పుడు అర్థమైంది.నీవేందిరా నీ బ్రతుకు ఏందిరా, నీ భార్య ఏందిరా యాదవ సంఘం అంతా నా ఆధీనంలో చెప్పినట్లు వినాలి అంటూ, కొట్టినారు .నాకు న్యాయం చేయమని మిమ్మల్ని కోరుతున్నాను అని అన్నారు.

## భద్రాచలం సరస్వతి శిశు మందిర్‌కు దాతల అండ...



**గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి, ఆరోగ్యానికి పెద్దపీట...**

**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 16,**స్థానిక సరస్వతి శిశు మందిర్‌లో విద్యా కమిటీ అధ్యక్షుడు పాకాల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలు చేస్తున్న విద్యా విధానాలు, విద్యార్థుల సంక్షేమం, దాతల సహకారం గురించి వివరించారు.

పాఠశాలలో ప్రస్తుతం 160 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా, వారిలో 90 శాతానికి పైగా మారుమూల ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన నిరుపేద గిరిజన విద్యార్థులేనని దుర్గాప్రసాద్ తెలిపారు. వారికి నాణ్యమైన విద్యతో పాటు ఉన్నత విలువలను అందించడమే పాఠశాల లక్ష్యమన్నారు.

రూ.65 లక్షలతో నూతన భవనం

గిరిజన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అమెరికాకు చెందిన ఎస్2టెక్ ఐటీ సంస్థ అధినేత దయాకర్ రూ.65 లక్షల సొంత నిధులతో పాఠశాలకు నూతన భవనం నిర్మించి అందించారని తెలిపారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన ఈ భవనం ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని కల్పిస్తోందన్నారు.

గోశాలతో పౌష్టికాహారం

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని దుర్గాప్రసాద్ తెలిపారు. మరో దాత సహకారంతో పాఠశాల ఆవరణలో గోశాలను ఏర్పాటు చేసి ఆవులను సమకూర్చినట్లు చెప్పారు. దేశవాళీ ఆవుల నుంచి లభించే స్వచ్ఛమైన పాలను విద్యార్థులకు నిత్యం అందిస్తున్నామన్నారు.

పౌష్టికాహారం ద్వారా విద్యార్థుల్లో పోషకాహార లోపాన్ని నివారించడంతో పాటు రోగనిరోధక శక్తి, మేధో వికాసానికి దోహదపడుతోందని పేర్కొన్నారు. గిరిజన విద్యార్థుల విద్య, సంక్షేమానికి సహకరిస్తున్న దాతలు దయాకర్‌తో పాటు గోశాల దాతలకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు తమవంతు సహకారం అందించాలని పాకాల దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు.

## ప్రొద్దుటూరు గ్రామీణ వైద్యుడుడ ఎమ్మార్పీఎస్ లీడర్ కట్టా వెంకటేశ్వరరావు దశదిన కార్యక్రమములో పాల్గొన్న పొద్దుటూరు గ్రామ నాయకులు.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండల పరిధిలోప్రొద్దుటూరు గ్రామ ప్రముఖ ఆర్ఎంపి వైద్యులు క్రీ: శే శ్రీ కట్టా వెంకటేశ్వర్లు దశ దిశ కర్మకు హాజరై అతని చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య ప్రొద్దుటూరు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య ప్రొద్దుటూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పాపిని రంగారావు శ్రీ పలిమేల ప్రేమ్ సాగర్ శ్రీ కూరపాటి భిక్షమయ్య శ్రీ కొంగర సత్యం ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



# నిరు పేద ప్రజల సొంతింటి కల ప్రజా పాలన ప్రభుత్వంలో నెరవేరింది..

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల
కె. టి దొడ్డ మండలం ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే
ఈరోజు గద్వాల నియోజకవర్గం
కె. టి దొడ్డ మండలం పరిధిలో యర్సన్ దొడ్డి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.

కె. టి దొడ్డి మండలం యర్సన్ దొడ్డి గ్రామానికి చెందిన చంద్రకళ కు మంజూరు కావడం జరిగినది . నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది .

నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు .

ఎమ్మెల్యే కి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ ....

నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు



చేసుకోవడం జరిగినది.

గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు.

ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు.

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరపున ధన్యవాదాలు .....

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ...

ఎన్నో ఏళ్ళు గా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎం కి మంత్రి గారికి మా ఎమ్మెల్యే కి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, సర్పంచ్ మహాదేవ్ , నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్,గోవిందు, నారాయణ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జీసీసీ భూముల ఆక్రమణలను అరికట్టాలి..

- రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల డిమాండ్..




సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 16,గిరిజన సహకార సంస్థ (జీసీసీ)కు కేటాయించిన ప్రభుత్వ భూముల ఆక్రమణలను తక్షణమే అడ్డుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆక్రమణకు గురైన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, ఇళ్ల స్థలాలు లేని అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయాలని కోరారు.
జీసీసీ ఏర్పాటైన 1965లో భద్రాచలం తహసీల్దార్ కార్యాలయం ద్వారా పాత సర్వే నంబర్ 121లో తొలుత 4.5 సెంట్లు, అనంతరం అవసరాల మేరకు మొత్తం 4 ఎకరాల 50 సెంట్ల భూమిని కేటాయించినట్లు నాయకులు తెలిపారు. ఇందులో 1.40 ఎకరాల్లో జీసీసీ భవనాలు నిర్మించగా, మిగిలిన భూమి ఖాళీగా ఉందన్నారు.
1965 నుంచి 2000 మధ్య సుమారు 1.60 ఎకరాల భూమి ఆక్రమణకు గురైందని తెలిపారు. వివాదం నేపథ్యంలో 2011 జూన్ 2న ఐటీడీఏ అధికారులు పంచనామా నిర్వహించి మిగిలిన 2.83 ఎకరాలను జీసీసీ అధికారులకు అప్పగించారని చెప్పారు. 2017 జనవరి 18న భద్రాచలం ఎమ్మార్వో కూడా సదరు భూమి జీసీసీకి చెందినదేనని నివేదిక ఇచ్చినట్లు పేర్కొన్నారు.
కోట్లాది రూపాయల విలువైన ఖాళీ స్థలాన్ని తాము కొనుగోలు చేశామంటూ కొందరు గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గతంలో తహసీల్దార్, సబ్ కలెక్టర్, ఐటీడీఏ పీవో, మండల సర్వేయర్లు జోక్యం చేసుకుని ఆధారాలను పరిశీలించి ఆక్రమణలను అడ్డుకున్నారని తెలిపారు.
1/70 చట్టం అమల్లో ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ భూములు ఇళ్ల స్థలాలు లేని ఆదివాసీ పేదలకు దక్కాల్సి ఉండగా, ధనబలం, అధికారుల అండతో అన్యాక్రాంతం చేయడం దుర్మార్గమని నాయకులు మండిపడ్డారు. ఈ వ్యవహారంపై ప్రజాప్రతినిధులు స్పందించకపోవడాన్ని తప్పుబట్టారు.
భూమిని రక్షించాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవో, సబ్ కలెక్టర్, తహసీల్దార్‌లకు వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. ప్రస్తుతం సదరు స్థలంపై 'స్టేటస్ కో' అమల్లో ఉందని, వివాదం పరిష్కారమయ్యే వరకు ఇరు వర్గాలూ భూమిలోకి వెళ్లరాదని తహసీల్దార్ స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు.
ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి జీసీసీ భూములను పూర్తిస్థాయిలో స్వాధీనం చేసుకుని, ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది.

# నూతన వధువు వరుణ్ణి ఆశీర్వదించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



ఆగస్టు 16 (సీ కే న్యూస్) చేగుంట :చేగుంట మండలం మక్కారాజ్ పేట్ గ్రామ ఉపసర్పంచ్ మొగులయ్య కూతురి వివాహానికి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమానికి చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్, పి ఎస్ సి ఎస్ ఛైర్మన్ మ్యకల పరమేష్, ఏఎంసి డైరెక్టర్ మొజామిల్,చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, రాంపూర్ మాజీ సర్పంచ్ రాంపూర్ కాశబోయిన భాస్కర్, కాంగ్రెస్ నాయకులు జింక శ్రీనివాస్, శ్రీకాంత్, బాసరాజు తదితరులు పాల్గొన్నారు,

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి:జిల్లా కలెక్టర్ అంకిత్.

సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 16,ఆగస్టు 17న సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10 గంటలకు సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు.
ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను లిఖితపూర్వకంగా సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రజల నుంచి అందే ఫిర్యాదులను సంబంధిత శాఖాధికారులు వెంటనే స్వీకరించి, వాటిపై తగిన చర్యలు తీసుకునేలా చూడాలని ఆదేశించారు.
జిల్లా ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలోనూ




ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పాల్వంచ తెలంగాణ మైనారిటీ బాలికల కళాశాలకు పురస్కారాల పంట.



**అధ్యాపకురాలు బీపాషాకు 'ఉత్తమ ప్రధానాచార్యుల' అవార్డు**

సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 16,విద్యాభ్యాసంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, వరుసగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా రాష్ట్ర స్థాయి ర్యాంకులతో సత్తా చాటుతున్న పాల్వంచలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల కళాశాల--1 ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది. కళాశాల అభివృద్ధికి, విద్యార్థినుల అత్యుత్తమ విజయాలకు కృషి చేసిన ఒప్పంద ప్రాతిపదికన పనిచేస్తున్న ప్రధానాచార్యులు ఎస్.కె. బీపాషాకు "ఉత్తమ ప్రధానాచార్యుల" ప్రతిభా పురస్కారం లభించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాలనాధికారి (కలెక్టర్) అంకిత్, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును అందుకున్నారు.

తరగని ప్రతిభ.. రాష్ట్ర స్థాయి
2022లో ఎస్.కె. బీపాషా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి కళాశాల విద్యార్థినులు విద్యా రంగంలో అద్భుత విజయాలు సాధిస్తున్నారు.
2023 ఎం డి. హీనా కౌసర్ (460/470) మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించారు.
2024 టి. శ్వేత (464/470) మార్కులతో మెరిసారు.
2025 ఎం.డి. అఫియా (466/470), టి. శ్వేత (464/470), ఎస్.కె. అంజుమ్ కౌసర్ (463/470)లతో పాటు ఎస్.కె. రంజాన్ బీ (438/440) మార్కులతో రాష్ట్ర ప్రథమ ర్యాంక్‌తో సంచలనం సృష్టించారు.
2026 ప్రథమ సంవత్సరంలో ఎస్.కె. ఫరాహానా సుల్తానా (430/440), ద్వితీయ సంవత్సరంలో ఎస్.కె. రంజాన్ బీ (990/1000), ఎం.డి. అఫియా (989/1000), పి.రిహానా బేగం (978/1000), ఎం.డి. అల్వియా కౌనీన్ (975/1000) మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకులను కైవసం చేసుకున్నారు.
ప్రత్యేక బోధన, నిరంతర మూల్యాంకనం, పోటీ పరీక్షల శిక్షణ భవిష్యత్ మార్గదర్శకత్వం అందించడం ద్వారా ఇక్కడి విద్యార్థినులు ఇంజనీరింగ్, వైద్య రంగాలతో పాటు వివిధ ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలు పొందుతున్నారు.
"ఈ పురస్కారం నా ఒక్కరి కృషి మాత్రమే కాదు. బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు తల్లిదండ్రుల సమష్టి ప్రయాణ ఫలితం. ఈ గుర్తింపు మన గురుకుల కళాశాల సంస్థ మొత్తానికే చెందుతుంది."

# కర్నాటి రామ్మోహన్ రావు,కర్నాటి రామారావు ఆర్థిక సహాయంతో బల్లాలు వితరణ.



మధిర ఆగస్టు 16(సి కే న్యూస్) ప్రతినిధి మధిర మండలంలో కృష్ణాపురం యుపిఎస్ పాఠశాల విద్యార్థులకు 10 బల్లాలను గ్రామ మాజీ సర్పంచ్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు,
మాజీ ఇంటర్మీడియట్ బోర్డు మెంబర్ కర్నాటి రామ్మోహన్ రావులు బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వందనపు సునీత మాట్లాడుతూ... స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామంలోని పాఠశాల విద్యార్థుల కనీస అవసరాలు గుర్తించి బల్లాలను విరాళంగా ప్రకటించి అందజేయడం గొప్ప విషయమని అన్నారు. గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాల లో చదివి ప్రభుత్వ పథకాలను పొందాలని అన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు అందజేసిన బల్లాల దాత కర్నాటి రామారావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కొత్తపల్లి నరసింహరావు, ఉపాధ్యాయులు మహమ్మద్ రఫీ, కోట జ్యోతి, వూట్ల కొండలరావు, చావా విజయమ్మ, చావా రమేష్ బాబు, రిటైర్డ్ హెడ్మాస్టర్ కర్నాటి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం క్షేత్రంలో సీఎం పర్యటన -- దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఎక్కడ?

- ఇది కాంగ్రెస్ ప్రభుత్వ అంతర్గత కక్షలా? బిసి మంత్రికి జరిగిన ఘోర అవమానమా?
- తీవ్రంగా ధ్వజమెత్తిన ములుగు జిల్లా నాయకులు తాడూరి రఘు



తాడ్వాయి / మేడారం: సి కె న్యూస్
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి మేడారం సమ్మక్క-సారలమ్మ పర్యటన కాంగ్రెస్ పార్టీలోని తీవ్ర అంతర్గత విభేదాలను, ప్రోటోకాల్ రాక్షస క్రీడను బట్టబయలు చేసిందని ములుగు జిల్లా బీఆర్ఎస్/టిఆర్ఎస్ నాయకులు తాడూరి రఘు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అత్యంత పవిత్రమైన మేడారం క్షేత్రానికి సీఎం విచ్చేసిన వేళ, స్వయంగా దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గారిని పక్కన పెట్టడం వెనుక ఉన్న రాజకీయ కుట్ర ఏమిటో సమాజానికి చెప్పాలని డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా తాడూరి రఘు గారు ఘాటుగా మాట్లాడుతూ.. "సమ్మక్క-సారలమ్మ నిలయమైన మేడారం క్షేత్రం దేవదాయ శాఖ పరిధిలోకి వస్తుంది. అలాంటి చోట ముఖ్యమంత్రి పర్యటిస్తుంటే, అదే శాఖకు ప్రాతినిధ్యం వహిస్తున్న బీసీ వర్గానికి చెందిన మహిళా మంత్రి కొండా సురేఖ గారు అక్కడ ఎందుకు లేరు? ఇది స్పష్టంగా ఒక బీసీ మంత్రిని, ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకురాలిని తొక్కిపెట్టే కుట్ర కాదా?" అని నిలదీశారు.
"రాష్ట్రంలో సీఎం వర్గం, మంత్రుల మధ్య నడుస్తున్న ఆధిపత్య పోరు చివరకు దేవుళ్ల క్షేత్రాలకు, ప్రభుత్వ అధికారిక పర్యటనలకు పాకింది. పర్యటనకు సంబంధించిన కీలక నిర్ణయాల్లో గానీ, దర్శన సమయాల్లో గానీ సంబంధిత శాఖ మంత్రికి స్థానం లేకుండా చేయడం కాంగ్రెస్ పాలనా విఫలానికి అద్దం పడుతోంది. బిసి మహిళా మంత్రికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 'గౌరవం' ఇదేనా? అని జనం ముక్కున వేలేసుకుంటున్నారు" అని దుయ్యబట్టారు.
ఈ అవమానంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే బహిరంగంగా సమాధానం చెప్పాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వ బీసీ వ్యతిరేక వైఖరిని ప్రజల ముందు ఎండగడతామని తాడూరి రఘు హెచ్చరించారు.

# గట్టు మండలంలో బల్గెర, తారాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే గారు

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బల్గెర, తారాపురం
గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.

గట్టు మండలం పరిధిలో బల్గెర గ్రామంలో రేనమ్మ కు
గట్టు మండలం పరిధిలో తారాపురం గ్రామంలో అంజనేయులు కు మంజూరు కావడం జరిగినది. నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది .

నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు .

ఎమ్మెల్యే గారికి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

అనంతరం గట్టు మండలం పరిధిలో బల్గెర గ్రామంలో వివాహం వేడకలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించడం .

ఎమ్మెల్యే మాట్లాడుతూ ....

నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది.

గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు.



ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు.

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ
ఎన్నో ఏళ్ళు గా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎం కి మంత్రి కి మా ఎమ్మెల్యే కి రుణపడి ఉంటామని ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షులు రాజశేఖర్, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ సర్పంచ్ ఆంజనేయులు గౌడు, నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్, రామకృష్ణ నాయుడు, పుల్లారెడ్డి,తిమ్మప్ప, గోవిందు, రమేష్ నాయడు, నారాయణ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంగేజ్మెంట్ వేడుకలలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల ఈరోజు గద్వాల్ టౌన్ 10వ వార్డ్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మహిముద్ చిన్న కుమారుడు ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్ని శుభాకాంక్షలు తెలియజేసిన. మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ .
ఈకార్యక్రమంలో బి. ఆర్. ఎస్. పార్టీ నాయకులు చిత్తారి కిరణ్. కమ్మరి రాము. ఖాజా మరియు తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకకు మరియు నూతన గృహ ప్రవేశానికి హాజరైన మాజీ జడ్పీటీసీ,బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

- బాసు శ్యామల హనుమంతు నాయుడు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బల్గెర గ్రామంలో సర్పంచు సాకి డేవిడ్ బాబాయ్ కుమారుడి వివాహ వేడుకకు హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి,ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు....
అదే విధంగా,మూకయ్యగాళ్ళ కిష్టప్ప నూతన గృహప్రవేశానికి హాజరై, శుభాకాంక్షలు తెలిపారు....
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు బాసు గోపాల్, కిష్టప్ప,రాజు నాయుడు, తిపన్న, సామెలు,లోకేష్,రాజు,వెంకటేష్,రవి,యాబెల్,ఆగస్ట్,సుదర్శన్,సంతు,నాగేష్,నరసింహులు, రాజు,సిద్దు,మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

## తిరుమలాపురంలో ముమ్మరంగా పారిశుధ్ధ్య చర్యలు.







సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో పారిశుధ్ధ్య చర్యలను ముమ్మరం చేశారు. గ్రామంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా, డ్రైనేజీ కాలువల చుట్టూ పిచ్చి మొక్కలు విపరీతంగా పెరగడంతో దోమల బెడద పెరుగుతున్న విషయాన్ని గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు గుర్తించారు.
దీంతో వెంటనే స్పందించిన సర్పంచ్ గ్రామంలోని రోడ్ల ఇరువైపులా, డ్రైనేజీ కాలువల పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించేందుకు చర్యలు చేపట్టారు. గ్రామం మొత్తం పరిధిలో పిచ్చి మొక్కలపై కలుపు మందు పిచికారీ చేయించారు.
దోమల వృద్ధికి కారణమయ్యే పరిసరాలను శుభ్రంగా ఉంచడంతో పాటు, గ్రామంలో పారిశుధ్ధ్యాన్ని మెరుగుపరిచి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డ్రైనేజీ కాలువల్లో చెత్త వేయకుండా సహకరించాలని ఆయన కోరారు.

## కట్టా వెంకటేశ్వర్లు గారికి నివాళు లర్పించిన-వీ=హూ నాయకులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ఖమ్మం జిల్లా, చింతకాని మండలం, ప్రొద్దుటూరు గ్రామ వీ=హూ ఉద్యమకారుడు కట్టా వెంకటేశ్వర్లు గారి దశదినకర్మకు హాజరైన చింతకాని మండల వీ=హూ నాయకులు వారికి ఘన నివాళులర్పించారు.పద్మశ్రీ మంద కృష్ణమాదిగ గారి అడుగుజాడల్లో గత 25 సం,, రాలా పైబడి ఉద్యమస్ఫూర్తితో నడుచుకుంటూ ఈరోజు వారు మన మధ్యలో లేకపోవటాని చింతిస్తున్నాము. అట్లాగే వారి కుటుంబానికి చేదోడు వాదోడుగా నడుచుకుంటామని తెలిపారు. నివాళ్ళుర్పించినవారు వీ=హూ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు చిలక నాగరాజు చిర్ర ఉపేందర్ పగిడిపల్లి రవీందర్ ,గుండ్ల రాంబాబు, మంద అశోక్, హరిక్రిష్ణ ,జొన్నలగడ్డ పుల్లారావు, దిలీప్, రాజేష్, తదితరులు గలరు.

# వేంకట్యా తండాలో ఘనంగా బోనాల పండుగ.

సీకే న్యూస్ ప్రతినిధి ఇల్లందు.టేకులపల్లి, ఆగస్టు 16: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆషాఢ మాసంలో గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించే బోనాల పండుగలో భాగంగా టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామపంచాయతీ పరిధిలోని వేంకట్యా తండాలో ఆదివారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.
తండాలోని మహిళలు కొత్త కుండల్లో సంప్రదాయబద్ధంగా వంటకాలు తయారు చేసి, బోనం అలంకరించి గ్రామదేవత అమ్మవారికి ప్రత్యేక నైవేద్యంగా సమర్పించారు. ఊరు, వాడ, దప్పు చప్పుళ్లతో తండాలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పూనకాలు ప్రదర్శిస్తూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.
గ్రామంలో ఎలాంటి అంటువ్యాధులు, వ్యాధులు ప్రబలకుండా ప్రజలందరినీ సుఖసంతోషాలతో కాపాడాలని అమ్మవారిని భక్తులు వేడుకున్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించడం విశేషంగా నిలిచింది.
ఈ కార్యక్రమంలో బేతంపూడి సర్పంచ్ శ్రీమతి ఊకె సునీత



వీరభద్రం గారు మరియు తండా నాయకులు అంగోతు లక్ పతి, లచ్చిరాం , భూక్యా బిచ్చు, బాలాజీ , శ్రీను ,నందు , హుస్సేన్ , భద్రూ ,నరు , పవన్, బీల తది తరులు తదితరులు పాల్గొన్నారు. తండా ప్రజలంతా ఐక్యంగా పాల్గొని సంప్రదాయ సంస్కృతిని చాటుతూ బోనాల పండుగను మహోత్సాహంగా జరుపుకున్నారు.

## రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరగడంతో



- దోమలు విపరీతంగా పెరిగి అనారోగ్యాలకుకారణం అవుతున్నామని చెప్పిన పట్టించుకోవట్లేదు
- గ్రామపంచాయతీ సిబ్బంది
- ఆవేదన వ్యక్తం చేస్తున్న ఫస్ట్ వార్డ్ గ్రామ ప్రజలు

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో ఫస్ట్ వార్డు బజారులో ఇరువైపుల చెత్త పెరగడంతో దోమలు ఈగలు విషం పురుగులువిపరీతంగా పెరగటం అనారోగ్యాలకు కారణం అవుతున్నామని. పంచాయతీ సిబ్బందికి చెప్పిన పట్టించుకోవట్లేదని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పాశుద్యం పనులు పక్కదారి పట్టాయి గ్రామ సభల్లో ఆ పని చేస్తున్నాం ఈ పని చేస్తున్నాను చెప్పడం జరుగుతుంది ఎవరు పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తక్షణం స్పందించి గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు సెక్రెటరీ రోడ్డు ఇరువైపుల పిచ్చి మొక్కలను తొలగించాలని కోరుతున్నాం

## మండల్ పరిషత్ కార్యాలయంలో, ప్రతి సోమవారం ప్రజావాణి

ఆగస్టు 16(సీ కే న్యూస్) చేగుంట చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చేగుంట ఎంపీడీవో, టీ చిన్నారెడ్డి ప్రకటనలో తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు మండల విద్యాధికారి, గృహ నిర్మాణ శాఖ ఏఈ, డిప్యూటీ తహసిల్దార్ పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ అధికారులు, బీట్ ఆఫీసర్, పి హెచ్ సి వైద్యుడు, పోలీస్ అధికారులు అందుబాటులో ఉంటారని వారు తెలిపారు, మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు,



## ప్రభుత్వ పాఠశాలకు మైక్ సెట్ బహూకరణ



దొరగొల్ల పోచయ్య

ఆగస్టు 16 (సీ కే న్యూస్) చేగుంట చేగుంట మండలం ఇబ్రహీంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మైక్ సెట్ బహుకరించారు. పాఠశాల కార్యక్రమాలు నిర్వహించేందుకు మైకు లేకపోవడంతో, ప్రధమ ఉపాధ్యాయులు లాతంబరావు విషయాన్ని ఆయా గ్రామస్తుల దృష్టికి తీసుకువెలగ ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన దురగొల్ల పోచయ్య రూ. 20 వేల విలువైన మైక్ సౌండ్ సిస్టం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోమండ్ల జ్యోతి రామ్ రెడ్డి, వాడు మెంబర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

## మండల ప్రజావాణికి రైతు వేదికలను వినియోగించుకోవాలి

రేపటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా మండల ప్రజావాణి

సీకే న్యూస్ ప్రతినిధి -- వనపర్తి జిల్లా
రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 17వ తేదీ సోమవారం నుంచి తొలిసారిగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభం కానున్న మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చోట్ల రైతు వేదికలను వినియోగించుకోవాలని ప్రజావాణి రాష్ట్ర ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఎంపీడీవోలకు సూచించారు.
రాష్ట్రంలోని పలు మండలాల్లో ఎంపీడీవో కార్యాలయాల్లో తగినంత స్థలం లేకపోవడం తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ



మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి రైతు వేదికల్లో మండల ప్రజావాణి నిర్వహణకు అనుమతించాలని కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించినట్లు చిన్నారెడ్డి వెల్లడించారు.
అవసరమైన మండలాల్లో రైతు వేదికలను ప్రజావాణి నిర్వహణకు వినియోగించుకోవాలని అన్ని మండలాల ఎంపీడీవోలకు సూచించారు.
ప్రజాభవన్‌లో ఇటీవల నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఇచ్చిన సూచనలను పాటిస్తూ, ప్రజావాణికి వచ్చే దరఖాస్తుదారులకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు.
మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పిలుపునిచ్చారు.

## కొందుర్గ్‌లో ఘనంగా న్యూ మాంక్స్ కుంగ్‌ఫూ స్పైరింగ్ క్యాంప్,

బెస్ట్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకున్న చించోడ్ నక్షత్ర,



షాద్ నగర్ నియోజకవర్గ సీ కే న్యూస్ ప్రతినిధి,ఆగస్టు 16: న్యూ మాంక్స్ కుంగ్‌ఫూ ఆధ్వర్యంలో కొందుర్గ్ మినీ ఫంక్షన్ హాల్‌లో శనివారం స్పైరింగ్ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించారు రంగారెడ్డి జిల్లా చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ రమేష్ మాస్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ క్యాంప్‌కు వనపర్తి జిల్లా చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ రాము మాస్టర్ పర్యవేక్షణ వహించారు కుంగ్‌ఫూలో విద్యార్థుల ప్రతిభను మెరుగుపరచడం పోటీతత్వాన్ని పెంపొందించడం శారీరక దారుఢ్యంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంచే లక్ష్యంతో స్పైరింగ్ క్యాంప్ నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు క్యాంప్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు ఈ సందర్భంగా చించోడ్ నక్షత్ర తన అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి బెస్ట్ పెర్ఫార్మెన్సా నిలిచి ప్రత్యేకంగా ఆకట్టుకుంది ఆమె ప్రతిభను మాస్టర్లు అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో రమేష్ మాస్టర్,రాము మాస్టర్,బాల్ రాజ్ మాస్టర్,ప్రభు మాస్టర్, కర్ణ, నహిద్,సురేష్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి క్రమశిక్షణ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఇలాంటి శిక్షణా శిబిరాలు మరిన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు రవీందర్ యాదవ్

- గూడూరు మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య నూతన గృహప్రవేశం...
- శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్



షాద్నగర్ నియోజకవర్గం సి కే న్యూస్ ప్రతినిధి ఆగస్టు 16
రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూర్ మండలం గూడూరు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, నూతన గృహంలో అడుగుపెట్టిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్. ఈ నూతన గృహంలో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులంతా ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మెండే కృష్ణ, మాజీ పీఏసీఎస్ చైర్మన్ విఠల్, సర్పంచులు జెట్ట కుమార్, మాజీ సర్పంచులు జంగయ్య, బండి రాజు, మాజీ ఎంపీటీసీలు వడ్డె బాలయ్య, లక్ష్మణ్ నాయక్, నాయకులు మధు, మల్లేష్, శ్రీశైలం, రాజు, సురేష్, మోహన్ నాయక్, చందర్, పాండు, నర్సింలు, వెంకటేష్, అశోక్, శ్యామ్, శంకర్, రాందాస్, గోపాల్, శివ, మహేష్ తదితరులు ఉన్నారు.

# నేతన్న భీమా 5 లక్షల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల
నేతన్న భీమా – చేనేత కార్మికులకు కుటుంబానికి గొప్పవరం ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల టౌన్ 9వ వార్డ్ రాఘవేంద్ర కాలనీకి చెందిన స్వర్గీయ గోరంట్ల మాదన్న అనారోగ్య కారణంగా మరణించారు. వారి కుటుంబానికి అండగా ప్రభుత్వం నేతన్న భీమా పథకం ద్వారా 5 లక్షల రూపాయలు చెక్కును నామిని ఆయన సతీమణి గోరంట్ల పుల్లమ్మ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా 5 లక్షల చెక్కును అందజేశారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ..
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు బీమా తరహాలోనే చేనేత కార్మికులకు నేతన్న బీమా పథకం ద్వారా నిరుపేద చేనేత కార్మికులకు భీమా వర్తింప చేసి కుటుంబ పెద్దను కోల్పోయిన బాధలో ఉండి దిక్కుతోచని స్థితిలో ఉన్న కుటుంబానికి బాసటగా నిలుస్తుంది కుటుంబానికి ఎంతో తోడ్పాటును అందిస్తుంది.
లబ్ధిదారులు మాట్లాడుతూ ..
చేనేత కార్మికులకు నేతన్న భీమా పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలు మా కుటుంబానికి ఇచ్చినందుకు సీఎం కి గద్వాల ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు ఎల్లప్పుడు రుణపడి ఉంటామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామలింగేశ్వర కాంప్లే, నాయకులు రామకృష్ణ, చిన్న నాగరాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల గొంతును ఇకపై ఎవరూ అణచలేరు

నీట్ పేపర్ లీక్ సహా వివిధ పరీక్షల అక్రమాలపై ఆందోళనలకు దిగిన విద్యార్థులపై కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రశంసలు కురిపించారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ, అధికారాన్ని ప్రశ్నిస్తూ నిలబడిన భారత యువత ధైర్యం, పట్టుదలను కొనియాడారు. ముఖ్యంగా ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థినులు ఎదుర్కొన్న వేధింపులు, దూషణలు, హింసను ప్రస్తావిస్తూ వారికి తన మద్దతు ప్రకటించారు. విద్యార్థులతో ఇటీవల నిర్వహించిన సమావేశానికి సంబంధించిన వీడియోను రాహుల్ గాంధీ ఆదివారం సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. 'జవాబుదారీతనం కోసం పోరాడుతూ, మోద హింసాత్మక పాలనకు ఎదురు నిలిచిన భారత యువత ధైర్యం, స్థైర్యం ప్రశంసనీయం. శాంతి, ప్రేమ, హాస్యాన్ని ఆయుధాలుగా చేసుకుని యువత తమ గళాన్ని వినిపించింది. అధికారాన్ని ప్రశ్నించడం, తమ హక్కుల కోసం నిలబడటం ప్రజాస్వామ్యంలో కీలకం. బీజేపీ కార్యకర్తల నుంచి దురుసు ప్రవర్తన, మాటల దాడులు, హింసను ఎదుర్కొన్నప్పటికీ విద్యార్థినులు వెనక్కి తగ్గలేదు. కొంతమందిని ప్రధాని మోదీకి క్షమాపణ చెప్పే పరిస్థితికి కూడా నెట్టారు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొన్న ప్రతి ఒక్క యువతిపై తనకు గర్వంగా ఉంది. ఇక వారి గొంతులను ఎవరూ అణచలేరు. విద్యార్థులు తమ సమస్యలను బహిరంగంగా చెప్పుకునే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉంది' అని రాహుల్ గాంధీ అన్నారు.

**పుణెలో 'ఛత్రోన్ కీ గూంజ్'**



ఇక విద్యార్థులతో తన సమావేశాలను కొనసాగించనున్నట్లు రాహుల్ తెలిపారు. ఆగస్టు 22న పుణెలో 'ఛత్రోన్ కీ గూంజ్' పేరుతో మరో కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈసారి కార్యక్రమం ప్రత్యేకంగా విద్యార్థినుల కోసమే నిర్వహించనున్నట్లు తెలిపారు. 'ఇప్పుడు అమ్మాయిలు మాట్లాడతారు. దేశం వింటుంది' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను నేరుగా వినడం, వారి అనుభవాలను దేశ ప్రజల ముందుకు తీసుకురావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

**ఆగస్టు 5న విద్యార్థులతో భేటీ**

రాహుల్ గాంధీ ఈ నెల 5న విద్యార్థులతో సమావేశమైన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఐదుగురు విద్యార్థులు ఆయనతో కలిసి మీడియా ముందుకు వచ్చారు. వారిలో మోడల్ రియా అహిర్ కూడా ఉన్నారు. ముంబైలో విద్యార్థుల నిరసన సందర్భంగా పోలీసు వ్యాన్‌ను అడ్డుకుంటూ ఆమె నిలబడిన ఫొటో అప్పట్లో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వైరల్ అయింది. తనపై ఆన్‌లైన్‌లో వేధింపులు జరుగుతున్నాయని ఆరోపిస్తూ రియా అహిర్ పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం.

ఇక దేశవ్యాప్తంగా జరిగిన విద్యార్థుల నిరసనల్ని కూడా రాహుల్ గాంధీ ఇటీవల జరిగిన ఛత్రోం కీ గూంజ్ కార్యక్రమంలో ప్రస్తావించారు. ఈ నిరసనలు చీకటిలో వెలుగు దివ్వెలా నిలిచాయని, తమ భయాల్ని పక్కనబెట్టి పోరాడిన యువతకు శుభాకాంక్షలు తెలిపారు. అయితే సమస్యల్ని పరిష్కరించేందుకు ద్వేషం, హింసను ఆశ్రయించబోమని స్పష్టం చేసిన రాహుల్ గాంధీ 'ప్రేమ, ఆప్యాయతతో వ్యవస్థను మారుస్తాం' అని చెబుతూ, యువత కూడా అదే మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు హాజరయ్యారు. తీవ్రంగా కురిసిన వర్షానికి మైదానంలో నీళ్లు నిలిచిపోవడం, బురద పేరుకుపోయి నప్పటికీ పెద్ద ఎత్తున యువత కార్యక్రమానికి తరలివచ్చారు. రాహుల్ గాంధీ రాకకు ముందు ముంబయికి చెందిన ర్యాపర్లు డ్యాన్స్ ప్రదర్శనలు చేశారు. కార్యక్రమానికి ముందు రోజు కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలో బైక్ ర్యాలీ కూడా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు అంతకుముందు హాస్టళ్లలో ఎదురవుతున్న సమస్యలు, పోటీ పరీక్షలకు సంబంధించిన ఇబ్బందుల్ని రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లాలని భావిస్తున్నట్లు తెలిపారు

# పార్లమెంట్‌ను అణచివేసి రబ్బర్ స్టాంప్‌గా మార్చలేరు

లోక్‌సభ సమావేశాల్లో నీట్-యూజి 2026 పరీక్షా అక్రమాలు, విద్యార్థుల ఆందోళనలపై లేవనెత్తిన మూడు సెట్ల ప్రశ్నలను కేంద్ర ప్రభుత్వ సిఫార్సుతో తిరస్కరించడంపై కాక్రోచ్ జనతా పార్టీ కో-కన్వీనర్ సౌరవ్ దాస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పాలనలో 'ప్రశ్నోత్తరాల సమయం' అత్యంత కీలకమైనదని, దీనిని అడ్డుకోవడం ద్వారా కార్యనిర్వాహక వర్గాన్ని ప్రజల నిఘా నుంచి ప్రభుత్వం రక్షిస్తోందని ఆయన విమర్శించారు. అనేక వారాల పాటు సాగిన నిరసనల్లో పోలీసుల చర్యల గురించి హోం మంత్రి అమిత్ షా పార్లమెంటును ఉద్దేశించి నేరుగా ఎందుకు మాట్లాడలేదని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్ట్ చేశారు. "ఇటీవల ముగిసిన లోక్‌సభ సమావేశాల్లో కాక్రోచ్ జనతా పార్టీ నేతృత్వంలోని యువజన నిరసనలకు సంబంధించిన మూడు సెట్ల ప్రశ్నలను కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అనుమతించకపోవడం ఆందోళనకరం. లోక్‌సభ ఎంపీ మాథేశ్వరన్ వి.ఎస్. మూడు సెట్ల ప్రశ్నల (నోటీసు రిఫరెన్స్ నెం. 101799, 101801) ద్వారా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ నుంచి సమాధానాలు కోరారు. ఈ ప్రశ్నలను పార్లమెంటులో అడగలేకపోతే, ప్రభుత్వాన్ని ఎక్కడ జవాబుదారీగా చేయాలి? నిరసనల ద్వారానా? ఆ కీలక వారాల్లో హోం మంత్రి అమిత్ షా పార్లమెంటు ముందుకు వచ్చి, నిరసనకారులపై పోలీసుల చర్యకు సంబంధించిన ప్రశ్నలకు ఎందుకు సమాధానం చెప్పలేదు

నీట్-యూజీ 2026 అభ్యర్థులకు రీఫండ్‌లు, పేపర్ లీక్ ఆందోళనలు, దిల్లీలో నిరసనకారులకు నీరు వంటి ప్రాథమిక



సౌకర్యాలను నిరాకరించడం, శాంతియుత ప్రదర్శనల పట్ల ప్రభుత్వ వైఖరిపై ప్రశ్నలను ఎంపీ అడిగారు. అయితే, రూల్ 41(2) కింద అనేక నిబంధనలను ఉటంకిస్తూ ప్రశ్నలను పార్లమెంటరీ అధికారులు తిరస్కరించారు. "పార్లమెంటును ఏయే అంశాలపై సమాధానాలు కోరారో మీరే చూడండి. 1. నీట్-యూజీ 2026 దరఖాస్తు ఫీజుల రీఫండ్ 2. ప్రభుత్వంపై పెరుగుతున్న ప్రజా అపనమ్మకం 3. దిల్లీలో సీజేపీ నిరసనకారులకు తాగునీరు, పారిశుధ్య సౌకర్యాలను నిరాకరించడం 4. నిరసన చేస్తున్న విద్యార్థులు, యువతపై ప్రభుత్వ వైఖరి 5. విద్యార్థుల సంక్షేమం, పేపర్ లీక్‌లు, విద్యా సంస్కరణలు 6. శాంతియుత నిరసన తెలిపే తమ ప్రాథమిక హక్కును వినియోగించుకుంటున్న పౌరుల పట్ల వైఖరి. అయితే, ఈ ప్రశ్నలను రూల్ 41(2) వివిధ క్లాజులను ఉటంకిస్తూ తిరస్కరించారు" అని సీజేపీ నేత సౌరవ్ దాస్ అన్నారు. ఇలా ప్రజాస్వామ్య సంస్థలు సభలో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి నిరాకరించినప్పుడు, పౌరులకు తమ నిరసనలను వీధుల్లోకి తీసుకువెళ్లడం తప్ప మరో మార్గం ఉండదని సౌరవ్? దాస్ అభిప్రాయపడ్డారు. ఎంపీలను ప్రశ్నలు అడగకుండా అడ్డుకోవడం, ప్రభుత్వం- ప్రజల మధ్య వారధిగా పార్లమెంట్ పోషిస్తున్న పాత్రను బలహీనపరుస్తుం దన్నారు. ఇలాంటి చర్యల వల్ల కార్యనిర్వాహక నిర్ణయాలకు పార్లమెంట్? ఒక 'రబ్బర్ స్టాంప్'గా మారుస్తుందని అన్నారు. "కార్యనిర్వాహక వర్గాన్ని ప్రశ్నించే ఎంపీ హక్కు ఏదో విధానపరమైన సమస్య కాదు. అది వాస్తవానికి పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి గుండెకాయ వంటిది. అపారమైన ప్రజా అధికారాన్ని కలిగి ఉన్న మంత్రులు ప్రజలచే ఎన్నికైన ప్రతినిధులకు జవాబు చెప్పాల్సి ఉంటుంది కాబట్టే ప్రశ్నోత్తరాల సమయం ఉంది. లేకపోతే, ప్రజలు రోడ్లపైకి రావాల్సి వస్తుంది. మీరు పార్లమెంట్‌ను అణచివేసి మీ అసంపూర్ణ విధానాలకు దానిని రబ్బర్ స్టాంప్‌గా మార్చలేరు. మీరు యువతను విస్మరించలేరు. ఇది మా దృష్టిలో భారతదేశం కాదు!" అని సౌరవ్ దాస్ అన్నారు. నీట్ పరీక్షల అక్రమాలకు బాధ్యత వహిస్తూ అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ నెలలో జబీూ ఆధ్వర్యంలో దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దేశవ్యాప్త నిరసనలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వంతో చర్చల అనంతరం జూలై 25న ఆందోళనలను తాత్కాలికంగా విరమించినప్పటికీ, విద్యార్థులపై నమోదైన ఎఫ్‌ఐఆర్‌లను పూర్తిగా ఉపసంహరించుకోవాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది.

# ప్రధాని చేసిన మేధో నక్సల్స్ వ్యాఖ్యలు

# విపక్షాలను ఉద్దేశించి కాదు

పంద్రాగస్టు ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ చేసిన మేధో నక్సల్స్ వ్యాఖ్యలు విపక్షాలను ఉద్దేశించి కాదని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు వివరణ ఇచ్చారు. మావోయిస్టులకు మద్దతిచ్చేవారిని, రాజ్యాంగాన్ని తిరస్కరించేవారిని ఉద్దేశించి మోదీ, అలాంటి వ్యాఖ్యలు చేశారని రిజిజు చెప్పారు. వేర్పాటువాదుల పక్షాన నిలిచేవారు, ఆర్టికల్ 370కి మద్దతిచ్చేవారు, ఈశాన్య భారతంలో చికెన్ నెక్‌ను వేరు చేయాలని పిలుపు ఇచ్చేవారినే అలా అన్నారని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఈ మేరకు కిరణ్ రిజిజు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించినప్పటికీ మేధో నక్సల్స్ ముప్పు ఇంకా పొంచి ఉందని ఎర్రకోట ప్రసంగంలో ప్రధాని మోదీ శనివారం చెప్పారు. ఆయన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ తప్పుబట్టారు. మేధో నక్సల్స్ అనే పదం ఎక్కడాలేదన్నారు. రెండు, మూడేళ్ల క్రితం రాజకీయ ప్రత్యర్థులను అర్బన్ నక్సల్స్ అనే పదంతో ప్రధాని విమర్శించేవారిని ఆయన చెప్పారు. మేధో నక్సల్స్ అనే పదం కూడా అలాంటిదేనని అన్నారు. కుల గణన కోసం డిమాండ్ చేసే వారి ఆలోచనలు అర్బన్ నక్సల్స్ మాదిరిగా ఉన్నాయని, గతంలో ప్రధాని విమర్శించినట్లు జైరాం రమేష్ పేర్కొన్నారు. ఏడాది తర్వాత కులగణనకు ఆయన ఆదేశించారని చెప్పారు. ప్రత్యర్థులను తొలుత విమర్శించడం, తర్వాత వారి డిమాండ్లను అంగీకరించడం ప్రధానికి అలవాటేనని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలోనే మేధో నక్సల్స్ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిరణ్ రిజుజు వివరణ ఇచ్చారు.

**అసలు మోదీ ఏమన్నారు?**

దేశంలో నక్సల్? ప్రభావం తగ్గినప్పటికీ, అలాంటి భావజాలం కలిగిన వారు ఇంకా సమాజంలో ఉన్నారని మోదీ వ్యాఖ్యానించారు. ఆ ప్రభావం వివిధ సంస్థలను, కార్యకలాపాలను ప్రభావితం చేసిందని తెలిపారు. అలాంటి




వారిని గుర్తించి ఏరిపారేయాల్సిన అవసరం ఉందని ఆరోపించారు. ఎందుకంటే వాళ్లు, అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని, దేశాన్ని తప్పుడు మార్గంలోకి లాగడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అనంతరం వికసిత్? భారత్ కోసం యువత ఏకతాటిపైకి తీసుకువచ్చారని అన్నారు. అడవుల్లోని సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించి, ఆ సంక్షోభం నుంచి దేశాన్ని విముక్తి చేయడంలో ప్రభుత్వం విజయం సాధించిందని పేర్కొన్నారు.

**మోదీ వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించిన సీజేపీ**

మరోవైపు, మోదీ మేధో నక్సల్స్ వ్యాఖ్యలపై కాక్రోచ్ జనతా పార్టీ కూడా ఘాటుగా స్పందించింది. ప్రభుత్వాన్ని ప్రశ్నించినంత మాత్రాన చదువుకొన్న యువతపై ప్రధాని అటువంటి ముద్ర వేయడం తగదని సీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి సౌరవ్‌దాస్ మండిపడ్డారు. మీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారనే కారణంతోనే ఇలా అంటారా?' అని ప్రశ్నించారు.

"ప్రధానమంత్రి, ఇలాంటి నిందలు పనిచేయవు. చదువుకున్న యువత మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించగానే అంత మాట అనడం, పూర్తిగా దురహంకారానికి నిదర్శనం. విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తి అసమర్థత" అని వ్యాఖ్యానించారు. 'గంటలు మోగుతున్నాయి. మేల్కొలుపు మొదలైంది' అని సౌరవ్ దాస్ కీలక వ్యాఖ్యలు చేశారు.

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం సహజమైన ప్రక్రియ అని, ప్రశ్నించే వారిని భయపెట్టడం లేదా ఒక ముద్ర వేయడం సరికాదన్నారు. ఇప్పటివరకు మౌనంగా ఉండాలని చెప్పిన ఒక తరం ప్రస్తుతం తనకు అందుబాటులో ఉన్న వేదికలను కనుగొంటోందని తెలిపారు. ఏదీ మారదని చెప్పిన తరం, ఇప్పుడు మార్పు సాధ్యమేనని నమ్మడం ప్రారంభించిందని అన్నారు. దేశంలో శాంతియుత నిరసనల యుగం మొదలైందని వ్యాఖ్యానించారు. ప్రజలు తమ సమస్యలపై ప్రశాంతంగా నిరసన తెలిపేందుకు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల్లో నెలకొన్న భయం బంధనాల నుంచి విముక్తం కావడంతో, బహుశా పన్నెండేళ్ల తర్వాత ఇది దేశ ప్రజలు జరుపుకొంటున్న అసలైన స్వాతంత్ర్య దినోత్సవమని సౌరవ్ మరో ఎక్స్? పోస్టులో పేర్కొన్నారు.

## 'వందేమాతరం గేయాన్ని కాంగ్రెస్ అవమానించింది

జాతీయ గేయం వందేమాతరంను కాంగ్రెస్ పార్టీ అవమానించిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆరోపించారు. ఈ గేయాన్ని రచించిన బంకిం చంద్ర చటోపాధ్యాయతోపాటు దేశ ప్రజలకు ఆ పార్టీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాజస్థాన్ చిత్తోర్‌గఢ్‌లో జరిగిన ఓ సభలో పాల్గొన్న అమిత్ షా, శనివారం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో వందేమాతరం గేయాన్ని మధ్యలోనే ఆపేయాలని సోనియా కోరినట్లు ఆరోపించారు. ఆ దృశ్యాలను దేశమంతా టీవీల్లో చూసిందన్నారు. వందేమాతరాన్ని పాడినందుకు స్వాతంత్ర్య సమరయోధులు తూటాలు, లాఠీ దెబ్బలను తిన్నారని, జైలు పాలయ్యారని అమిత్ షా గుర్తు చేశారు. ఓటుబ్యాంకు రాజకీయాల కోసమే హస్తం పార్టీ వందేమాతరం గేయాన్ని మరిచిపోయిందని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు గడిచిన తర్వాత ఎర్రకోటతో పాటు జెండా ఆవిష్కరణ జరిగిన అన్ని చోట్లా వందేమాతరం ఆలపించారని తెలిపారు. "సోనియా జీ, 140 కోట్ల మంది ప్రజలు మిమ్మల్ని గమనిస్తున్నారు. మీరు చేసిన ఈ పాపాన్ని దేశ ప్రజలు ఎప్పటికీ క్షమించరు. 'వందేమాతరం' గేయాన్ని అసంపూర్ణంగా వదిలేయాలని ఎవరైనా ఎలా ఆలోచించగలరు? కాంగ్రెస్ పార్టీ దీనికి సిగ్గుపడాలి" అని అన్నారు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయీ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన 'అటల్ గౌరవ్ స్మృతి సమారోహ్'లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన 21 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని ఆవిష్కరించారు. పోఖ్రాన్ పరీక్షల తర్వాత అంతర్జాతీయ ఒత్తిడి ఉన్నప్పటికీ, భారతదేశాన్ని అణు శక్తిగా మార్చడంతో సహా వాజ్‌పేయీ అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు. వాజ్‌పేయి ప్రభుత్వం తన హయాంలో గ్రామాలను రోడ్లతో అనుసంధానించిందని, జాతీయ రహదారులను నిర్మించిందని గుర్తుచేశారు. గిరిజన అభివృద్ధి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిన ఘనత కూడా వాజ్‌పేయీదేనని ఆయన కొనియాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గిరిజన సంక్షేమానికి నిరంతరం ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు.

**సోనియా గాంధీపై బీజేపీ నేతల ఫిర్యాదు**

మరోవైపు ఈ వివాదం నేపథ్యంలో కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు ఆదివారం కర్ణాటకలోని ఉర్వా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారి ప్రవర్తన జాతీయ గేయాన్ని అగౌరవపరచడమేనని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు విమర్శించారు. ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ నాయకత్వం జాతీయ గేయం 'వందేమాతరం' పట్ల తీవ్రమైన అగౌరవాన్ని కలిగి ఉందని ఆరోపించారు. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవాలపై దుమారం రేగింది. జెండావందనం సందర్భంగా వందేమాతరం పూర్తి గేయాన్ని ఆలపించకుండా ఆ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ మధ్యలోనే అడ్డుకున్నారని బీజేపీ ఆరోపించింది. ఇందుకు సంబంధించిన వీడియో దృశ్యాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి బి.ఎల్.సంతోష్ సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. తల్లి, తనయుడు, ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు పూర్తి వందేమాతరాన్ని ఆలపించడానికి ఇష్టపడుతున్నట్లు లేదని, కొందరి ఆలోచనాధోరణి 1947కి పూర్వం ఎలా ఉందో ఆ తర్వాతా అలాగే ఉందని విమర్శించారు. వందేమాతరం పూర్తి గేయాన్ని ఎందుకు వేశారంటూ కార్యకర్తల్ని సోనియా ప్రశ్నించారని, అది ఎంతో సిగ్గుచేటు అని బీజేపీ అధికార ప్రతినిధి గోపాలకృష్ణ అగర్వాల్ మండిపడ్డారు. అయితే, బీజేపీ విమర్శలకు కాంగ్రెస్ వివరణ ఇచ్చింది. వివాదమేమీ లేదని కొట్టిపారేసింది. ఎక్కువసేపు నిల్చొని ఉన్న ఖర్గేకు కుర్చీ వేయాల్సిందిగా సోనియా సైగ చేశారని, గేయాన్ని ఆపాలని కాదని క్లారిటీ ఇచ్చింది.

## 'నా మిత్రులు నన్ను కలవడానికి వచ్చాయి'



ప్రధాని నరేంద్రమోదీ తన దైనందిన జీవితంలో వన్యప్రాణులకు ఎంత ప్రాముఖ్యత ఇస్తారో అందరికీ తెలిసిందే. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న సమయంలో తన నివాసంలో ఆవులు, నెమళ్లతో కొంత సమయం గడిపారు. వాటికి ఆహారం అందిస్తూ, ఆప్యాయంగా ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఆయన సోషల్ మీడియా వేదిక ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. సాధారణంగా రోజూ ఉదయం వాటికి ఆహారం అందిస్తానని మోదీ పేర్కొన్నారు. అయితే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తాను ముందుగానే బయలుదేరాల్సి రావడంతో, తన జంతు మిత్రులు కూడా ఆ విషయాన్ని పసిగట్టినట్టుగా అనిపించిందన్నారు. అందుకే ఎర్రకోటకు బయల్దేరే సమయంలో తనను కలిసేందుకు వచ్చాయని తెలిపారు. చివర్?లో 'స్పెషల్? యాజ్? ఆల్వేస్' అని ఇస్టా పోస్ట్?లో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్? మీడియా తెగ వైరల్ అవుతోంది.

ప్రధాని మోదీ సామాజిక మాధ్యమాల్లో తన అధికారిక కార్యక్రమాలతో పాటు ప్రకృతి, జంతువులకు సంబంధించిన వ్యక్తిగత అనుభవాలను కూడా అప్పుడప్పుడూ పంచుకుంటుంటారు. తాజా పోస్టు కూడా అలాంటి అరుదైన వ్యక్తిగత కోణాన్ని ఆవిష్కరించింది. దేశ అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తిగా స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఆయన షెడ్యూల్ సాధారణంగా అత్యంత బిజీగా ఉంటుంది. జాతీయ పతాకావిష్కరణ, దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగం, ఇతర అధికారిక కార్యక్రమాల మధ్య, ఉదయం తన జంతు మిత్రులతో గడిపిన క్షణాలను పంచుకోవడం ప్రత్యేకంగా నిలిచింది.

**ఎర్రకోటపై జాతీయ పతాకావిష్కరణ**

జంతు మిత్రులతో ఆత్మీయ సమయాన్ని గడిపిన అనంతరం మోదీ ఎర్రకోటకు చేరుకున్నారు. అక్కడ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు నేతృత్వం వహించారు. చారిత్రక ఎర్రకోట ప్రాకారాలపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వదేశీ 105 ఎంఎం లైట్ ఫీల్డ్ గన్స్‌తో 21 తుపాకుల గౌరవ వందనం నిర్వహించారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని, 2047 నాటికి భారత్‌ను 'వికసిత్ భారత్'గా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని మరోసారి ప్రస్తావించారు. దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. దేశ ఆర్థిక ప్రగతి, తయారీ రంగం, సాంకేతికత, ఆవిష్కరణలు, రక్షణ, మౌలిక వసతులు వంటి అంశాలపై ప్రసంగంలో ప్రాధాన్యత కనిపించింది. కీలక రంగాల్లో విదేశీ ఆధారపడటాన్ని తగ్గించి దేశీయ సామర్థ్యాలను పెంచుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. తయారీ రంగంతో పాటు ఆహార ప్రాసెసింగ్, సాంకేతిక పరిజ్ఞానం, కనెక్టివిటీ, రక్షణ రంగం, పచ్చ ఆర్థిక వ్యవస్థ, సముద్ర ఆధారిత ఆర్థిక రంగం వంటి వాటిని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.

**బన్నీ గడ్డిభూముల్లో 20 కృష్ణజింకలు**

ఇదిలా ఉండగా, 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, గుజరాత్‌లోని కచ్‌లో ఉన్న బన్నీ గడ్డిభూముల్లో 20కృష్ణ జింకలను విడిచిపెట్టారు. స్థానికంగా వన్యప్రాణుల సంఖ్యను పెంచడానికి, బన్నీ గడ్డిభూముల్లో పర్యావరణ వ్యవస్థను మరింత మెరుగుపరచడానికి గుజరాత్ అటవీ శాఖ, వంతారా సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపట్టాయి. స్థానికంగా శాకాహార జంతువులను తిరిగి ప్రవేశపెట్టడం ఆహార గొలుసును సమతుల్యం చేయడం, స్థానిక పర్యావరణం కోలుకునేలా సహాయపడటం దీని ప్రధాన ఉద్దేశ్యమని అటవీశాఖ, వంతారా తెలిపాయి. వంతారా బృందం ఈ కృష్ణ జింకలకు అత్యుత్తమ వైద్య పరీక్షలు, సురక్షితమైన రవాణా ఏర్పాట్లను చేసింది. కృష్ణ జింకలు వంటి శాకాహార జంతువులను తిరిగి తేవడం ద్వారా బన్నీ గడ్డిభూముల్లో విస్తృత జీవవైవిధ్యం పెంపొందుతుందని ఆశాభావం వ్యక్తంచేసింది. భవిష్యత్తులో మరిన్ని జంతువులను ప్రవేశపెట్టే ప్రణాళికలకు అనుకూలంగా పర్యావరణాన్ని సన్నద్ధం చేయడానికి ఇది ఎంతగానో సహాయపడుతుందని తెలిపింది.

# సంపాదకీయం

## హుందాతనం కోల్పోతున్న రాహుల్ !

రాజకీయాల్లో హుందాతనం అవసరం. సమయానుకూలంగా మంచిగా మాట్లాడేలా వ్యవహరించాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. అందులోనూ ప్రతిపక్షనేతగా ఉన్న వ్యక్తికి ఇవన్నీ అవసరం. ప్రతిపక్ష నేతగా సమర్థత ఉంటేనే రాణిస్తారు. అధికారంలో ఉన్నప్పుడు ఎలాగైనా చెల్లుతుంది. కానీ ప్రతిపక్షనేతగా రాణించాలంటే ప్రజల్లో తన వ్యక్తిత్వం కూడా పెంచుకోవాల్సి ఉంటుంది. మాటలు, చేతలు అన్నీ హుందాగా ఉండేలా చూసుకోవాల్సి ఉంటుంది. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ ఈ మధ్య మరీ దిగజారి పోయారు. మాటల్లో హుందాతనం లేదు. చేతల్లో అంతకన్నా లేకుండా పోయింది. సర్కస్‌లో జోకర్‌లా, డ్రామాల్లో విదూషకుడిలా ఆయన ప్రవర్తిస్తున్న తీరు జుగుప్స కలిగిస్తోంది. లోక్‌సభలో మాట్లాడాల్సిన సమయంలో మాట్లాడరు. మాట్లాడితే పస ఉండడం లేదు. సమస్యలపై అవగాహన ఉండడం లేదు. విషయంపై పట్టు ఉండడం లేదు. ఇవన్నీ కలగలిపి రాహుల్ గాంధీ విపక్ష నేతగా పూర్తిగా విఫలం అవుతూ వస్తున్నారు. ఇటీవల వరుసగా పార్లమెంట్ సమావేశాలు దెబ్బతినడానికి ప్రధాన కారణం కూడా రాహుల్ అన్న విషయం మరచిపోరాదు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఆయన ఎంతగా దిగజారిపోయారో అనడానికి నిదర్శనంగా నిలిచాయి. ఆలింగనాలే ప్రధాన మంత్రి మోదీ విదేశీ దౌత్యం అంటూ... లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు..ఆయన ఆహార్యం సామాన్యులకు కూడా వెగటు పుట్టించేలా ఉన్నాయి. అహంకారం హద్దులు దాటి రాహుల్ నోరుజారుతున్నారనడానికి ఇంతకన్నా నిదర్శం అక్కర్లేదు. ఇది ఓ రకంగా భారత ప్రతిష్ఠను దిగజార్చేలా ఉంది. ఇలాంటి ప్రతిపక్ష నేతను గతంలో ఎప్పుడూ చూడలేదని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికీ నిజం. ఎందుకంటే భారత దౌత్యంపై రాహుల్ చేసినవి దిగజారుడు వ్యాఖ్యలు చూశాక ఇలాంటి ప్రతిపక్ష నేత ఉన్నందుకు దేశ ప్రజలు సిగ్గుపడాలి. ఆయన ప్రవర్తన ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. రాహుల్ వ్యాఖ్యలు విదేశాల్లో భారత్ ప్రతిష్ఠను దిగజార్చేలా ఉన్నాయి. ఎందుకంటే రాహుల్ అహంకారంతో చేసిన వ్యాఖ్యలు వ్యవహరించిన తీరు పిచ్చిగా మారుతోందనడానికి చెప్పడానికి సిగ్గుపడాల్సిన పనిలేదు. భావి భారత ప్రధాని అని కాంగ్రెస్ శ్రేణులంతా పొగడుతున్న వేళ..ఆయన భాషను, ఆహార్యాన్ని చూస్తుంటే..ఇతనూ ఒక నేతేనా అన్న సందేహం కలుగక మానదు. ఇలాంటి వారిచేతిలో భారత్ పదిలంగా ఉండగలదా అన్న భయం కలుగుతోంది. భారతదేశాన్ని నడపడానికి సుదీర్ఘ అనుభవం కావాలి. పనికిమాలిన నాటకాలు కాదు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని జోకర్లని పిలవడం, మోడీని, అమిత్ షాలను కట్టగట్టి తిట్టడం పరిధికి మించిన విషయం. రాహుల్ వాడుతోన్న భాష మూర్ఖత్వాన్ని, నిరాశను తెలిజేస్తున్నాయి. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీని ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. అలాగే విదేశాల్లో వివిధ నేతలతో మోడీ ఆలింగనాలపైనా కువ్యాఖ్యలు చేశారు. నిజానికి ఓ ప్రతిపక్షనేతగా ఉన్న వ్యక్తి విదేశీ నాయకులపై రాజకీయ వ్యాఖ్యలు చేసేటప్పుడు గౌరవప్రదమైన వైఖరి ప్రదర్శించాల్సి ఉంటుంది. తానొక విపక్షనేతను అన్నది మరచి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన దిగజారుడు రాజకీయాలకు పారాకాష్టగా చూడాలి. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర తరవాత ఆయన నాయకత్వం పట్ల ప్రజల్లో కొంత విశ్వసనీయతను పెంపొందించిందనడంలో సందేహం లేదు. ఆ యాత్రతో ఆయన ప్రజల మనిషిగా మారడానికి తపించారు. అయితే సార్వత్రక ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌ను మళ్లీ ఒక కుటుంబ వ్యవస్థగా మార్చేయడంతో భారత్ జోడో యాత్ర నాటి ఆదర్శం లేకుండా పోయింది. ఇప్పుడు జన్‌జి అంటూ మాట్లాడుతున్న రాహుల్ వారికి పార్టీలో అవకాశం ఇవ్వలేక పోయారు. ప్రియాంకగాంధీని వయనాడ్ నుంచి లోక్‌సభకు ఎన్నిక చేయించుకున్నారు. తల్లి సోనియాను రాజ్యసభకు పంపారు. తాను రాయబరేలి నుంచి ఎన్నికయ్యారు. ఇది కుటుంబ పార్టీ అనకుండా ఎలా ఉండగలం. వృద్ధనేతలంతా కాంగ్రెస్‌లో పాతుకు పోయారు. యువ నేతలను దరిచేరనీయకుండా చూసుకుంటున్నారు. వీరు జన్‌జీ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. తాను దక్షిణాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నానని, తన సోదరుడు ఉత్తరాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడని, తద్వారా తాము ఈ సువిశాల దేశాన్ని సమైక్యం చేస్తున్నామని ప్రియాంక చెప్పుకోవడం సిగ్గుచేటు. 2024 సార్వత్రక ఎన్నికలలో 99 సీట్లు గెలుచుకుని కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఆవిర్భవించడంతో రాహుల్ విధేయులు ఆయనను కాబోయే ప్రధానమంత్రి అని కీర్తించడం ప్రారంభించారు. కొందరు మేధావులు, పాత్రికేయులు కూడా ఆ కీర్తనకు వంతపాడుతూ వచ్చారు. రెండు సంవత్సరాల తరువాత ఇప్పుడు వెనుతిరిగి చూస్తే అంత సీన్ రాహుల్‌కు లేదని అనిపిస్తోంది. తాజాగా రాహుల్ చేష్టలు, వ్యాఖ్యలు ఆయనలో నాయకత్వ పటిమ లేదని నిరూపించాయి. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ క్రమంగా వెనుకపడిపోతోంది. కాంగ్రెస్ పతనాన్ని రాహుల్‌గాంధీ నిలువరించలేక పోతున్నారు. ప్రధానమంత్రి పదవి విషయంలో నరేంద్ర మోదీతో పోలిస్తే .. రాహుల్‌లో క్రమశిక్షణ, హుందాతనం, విద్యార్హతలు, నాయకత్వ నైపుణ్యాలు ఎక్కడా కనిపించవు. సమయానుకూలంగా ఏదో ఓ సమస్యపై మాట్లాడడం, విదేశాలకు చెక్కేయడం అలవాటు చేసుకున్నారు. అక్కడా భారత పరువు పోయేలా మాట్లాడడం కూడా అలవాటు చేసుకున్నారు. 'ఓటు చోరీ'పై ఇలాగే చేశారు. ప్రతిపక్ష నేతగా ప్రధాని కన్నా ఎక్కువ కష్టపడాలి. ఎక్కువగా కృషి చేయాలి. యూపీఏ అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో రాహుల్ మంత్రిపదవిని చేపట్టేందుకు అంగీకరించలేదు. దీంతో ఆయనకు అధికారంలో ఉండడం ఎలా అన్నది కూడా తెలియదు. ప్రస్తుత కల్లోల అంతర్జాతీయ పరిస్థితులలో ఈ సువిశాల దేశానికి ప్రభావశీల ప్రధానమంత్రి కాగలరని భారతీయ ఓటర్లు మాత్రం ఎలా నమ్ముతారు. గతంలో చేసిన తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోలేని రాహుల్, ఇప్పటికీ పదేపదే అవే తప్పులు చేయడంతో పాటు, రాజకీయ హుందాను కోల్పోతున్నారు. 2019లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్ నిర్వహించిన 'చౌకీదార్ చోర్' ప్రచారం ఘోరంగా విఫలమవడమే కాకుండా కాంగ్రెస్‌నే ఎదురు దెబ్బతీసింది. అయినప్పటికీ పాలనా వైఫల్యాలు లేదా తన సొంత పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్ఠం చేయడంపై దృష్టి పెట్టకుండా ప్రధాన మంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేయడం ద్వారా మరింతగా దిగజారిన నేతగా ప్రజల్లో చులకన భావం మూటకట్టుకుంటున్నారు. ఇలాంటి వ్యక్తి నిజసానికి ప్రతిపక్ష నేతగా కూడా పనికిరాడు. ఇక ప్రధానిగా కావాలనుకంటున్న ఇతనికి వందిమాగధులు చేస్తున్న పొగడ్తలతో ఉబ్బిపోవడం తప్ప మరోటి తెలియడం లేదు. స్వయం ప్రకటితంగా ఇక తానే భావి ప్రధాని అనుకోవడంతో వచ్చిన మానసిక వైకల్యంగా చూడాలి. వీటిని అధిగమించితే తప్ప సమర్థనేతగా రాహుల్ రాణించడం కష్టం.

# పుస్తక వనం.. ఫ్యూచర్ లైబ్రరీ!



నార్వే రాజధాని ఓస్లో సమీపంలో 'నార్డ్‌మార్కా' అటవీ ప్రాంతంలోని వెయ్యి స్ప్రూస్ వృక్షాల వెనుక ఒక భావోద్వేగభరితమైన కథ దాగి ఉంది. ఇవి కలప కోసమో, నేటి వ్యాపార కాగితం కోసమో పెరుగుతున్న చెట్లు కావు. రాబోయే శతాబ్దంలో, అంటే 2114వ సంవత్సరంలో ముద్రించబోయే వంద రహస్య గ్రంథాలకు శ్వేత పత్రాలుగా మారేందుకు, ప్రకృతి ఒడిలో లాలించబడుతున్న అక్షర శిశువులు. ఈ ప్రకృతి సంపద.. భవిష్యత్ తరాల మేధస్సుకు కానుకగా ఇవ్వబోతున్న జీవ గ్రంథాలయం.

ఎక్కడికైనా సమాచారం క్షణాల్లో చేరిపోతున్న డిజిటల్ యుగమిది. ప్రతిదీ వేగంగా, తక్షణమే జరిగిపోవాలనుకునే ఈ ఆధునిక ప్రపంచంలో... ఒక కళాకారిణి మాత్రం శతాబ్దకాలం పాటు నిరీక్షించే ఓర్పును నమ్ముకుంది. స్కాట్లాండ్‌కు చెందిన ప్రఖ్యాత దృశ్య కళాకారిణి (ఎఆంబుఖ్రీ చాతీఅర్) కేటీ పాటర్సన్ 2014లో 'ఫ్యూచర్ లైబ్రరీ' అనే ఈ అపూర్వ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ఆమె ఆలోచన ప్రకారం, 2014 నుంచి ప్రతి ఏడాది ప్రపంచంలోని ఒక ప్రముఖ రచయిత లేదా రచయిత్రి ఒక సరికొత్త రచనను ఈ లైబ్రరీకి సమర్పిస్తారు. అయితే, ఆ రచనను చదివే హక్కు, ప్రచురించే హక్కు, కనీసం అందులో ఏముందో తెలుసుకునే హక్కు కూడా ఈ తరానికి లేదు. 2014 నుంచి 2114 వరకు... అంటే వందేళ్ల పాటు ప్రతి ఏటా సేకరించే వంద అద్భుత రచనలను ఒకేసారి ఆ నూరేళ్ల తర్వాతే ఒక మహా సంకలనంగా ముద్రిస్తారు. ఆ పుస్తకాల ముద్రణకు ఉపయోగించే కాగితాన్ని కూడా సమీప ఓస్లో అడవిలో పెంచుతున్న ఆ వెయ్యి స్ప్రూస్ చెట్ల నుంచే తయారు చేయాలన్నది సంకల్పం.

ఈ వందేళ్ల సాహిత్య యజ్ఞంలో భాగంగా ప్రతి ఏటా ఒక విశిష్ట రచయితను 'ఫ్యూచర్ లైబ్రరీ' బాధ్యులు ఎంపిక చేస్తారు. వారు భవిష్యత్ తరాలను, ఇంకా పుట్టని పాఠకులను ఊహిస్తూ తమ అంతరంగాన్ని అక్షరబద్ధం చేస్తారు. ఆ రచనను పూర్తి చేసిన తర్వాత, వారు దాన్ని ఎవరికీ చూపించకుండా, కేవలం హార్డ్ కాపీ రూపంలో ఒక పెట్టెలో పెట్టి సీల్ వేస్తారు. ఓస్లో ప్రాంతంలోనే ఉన్న డైక్‌మెన్ బ్యోర్వికా అనే ప్రజాగ్రంథాలయంలో ప్రత్యేకంగా నిర్మించిన 'సైలెంట్ రూమ్'లో వీటిని భద్రపరుస్తారు. అక్కడ రచయిత పేరు, శీర్షిక, ప్రచురించిన సంవత్సరం మాత్రమే సందర్శకులకు కనిపిస్తాయి. ఈ సాహిత్య యజ్ఞానికి మొదటి సమర్పకురాలిగా ప్రపంచప్రసిద్ధ కెనడియన్ నవలా రచయిత్రి, బుకర్ ప్రైజ్ విజేత మార్గరెట్ అట్వుడ్ ఎంపికయ్యారు. ఆమె 2014లో 'స్క్రిబ్లర్ మూన్' అనే ప్రచురితం కాని నవలను ఈ ప్రాజెక్టుకు అప్పగించారు.

ఆ తర్వాత డేవిడ్ మిచెల్, ఐస్లాండ్ కవి స్జోన్, టర్కిష్--బ్రిటిష్ రచయిత్రి ఎలిఫ్ షఫాక్, నోబెల్ బహుమతి గ్రహీత హాన్‌కాంగ్, ప్రఖ్యాత కవి ఓషన్ వువాంగ్, జింబాబ్వే రచయిత్రి త్సిత్సి దంగారెంబ్‌గాతో పాటు మన దేశం నుంచి అమితావ్ ఘోష్ కూడా ఉన్నారు. వీరంతా తమ అమూల్యమైన రచనలను ఈ అక్షర భాండాగారానికి అందించారు.

ఈ ప్రాజెక్టులో హృదయానికి హత్తుకునే అంశం ఏమిటంటే... ప్రకృతికి, సాహిత్యానికి మధ్య అల్లిన జీవ సంబంధం. నార్వే అడవిలో పెరుగుతున్న ఆ స్ప్రూస్ చెట్లు కాలాన్ని తమ వలయాలుగా మార్చుకుంటున్నాయి. మరోవైపు రచయితల మనసుల్లోని ఆలోచనలు కాగితాలపై అక్షరాలుగా మారి కాలానికి సవాలు విసురుతున్నాయి. నూరేళ్ల తర్వాత... ఈ చెట్లను నరికి కాగితంగా మార్చినప్పుడు, ఆ కాగితంపై ఈ వంద పుస్తకాలు ముద్రించబడతాయి. అంటే ఈ చెట్లు నూరేళ్ల తర్వాత పుస్తకాల రూపంలో మనుషులతో మాట్లాడతాయన్నమాట. ఎంతటి అద్భుతమైన భావన ఇది! ప్రకృతి, రచయిత, కాగితం, పాఠకుడు... ఈ నాలుగు అంశాల మధ్య శతాబ్ద కాలం పాటు సాగే ఒక అదృశ్య, అమర అనుబంధానికి ఈ ప్రాజెక్ట్ ఒక సజీవ సాక్ష్యం.

సాధారణంగా ఏ రచయిత అయినా తను రాసిన పుస్తకాన్ని సమాజం వెంటనే చదవాలని, విమర్శకులు మెచ్చాలని, పాఠకులు ఆదరించాలని కోరుకుంటారు. తాము బతికుండగానే ఆ కీర్తిని ఆస్వాదించాలని ఆరాటపడతారు. కానీ, ఫ్యూచర్ లైబ్రరీ కోసం రాస్తున్న రచయితలు మాత్రం ఆ ఆరాటాన్ని, కీర్తి కాంక్షను పక్కనపెట్టి, నిస్వార్థంగా కలం పడుతున్నారు. తాము రాసే అక్షరాలను తమ జీవితకాలంలో ఎవరూ చదవరు అని తెలిసి కూడా, వారు తమ గుండెల్లోని భావాలను కాగితంపై కుమ్మరిస్తున్నారు. ఇంకా జన్మించని భవిష్యత్ తరాల పాఠకులను మనసులో తలచుకుంటూ ఈ రచనలు చేస్తున్నారు. నేటి ప్రపంచం వేగానికి బానిస అయిపోయింది. ఇది టెక్నాలజీ సృష్టించిన మాయాజాలం. కానీ ఫ్యూచర్ లైబ్రరీ వీటన్నింటికీ భిన్నంగా, ఉద్దేశపూర్వకంగా 'వేచి ఉండడాన్ని' ఒక సంస్కృతిగా మార్చింది. అయితే ఈ ప్రాజెక్ట్ మనల్ని, మన సమాజాన్ని కొన్ని తీవ్రమైన ప్రశ్నల వైపు మళ్లిస్తుంది.

వందేళ్ల తర్వాత కూడా మానవాళి పుస్తకాలను ప్రేమిస్తుందా? అప్పటికి అసలు అడవులు మిగిలి ఉంటాయా? యంత్రాల యుగంలో మనుషులు కథలను, కవిత్వాన్ని ఆస్వాదించే హృదయాన్ని కలిగి ఉంటారా? ఈ వంద పుస్తకాలు వారికి ఒక అపూర్వ సాహిత్య సంపదగా కనిపిస్తాయా? లేక గత శతాబ్దపు మానవుల ఆలోచనా విధానాన్ని ప్రతిబింబించే చారిత్రక పత్రాలుగా మిగిలిపోతాయా? లేదంటే ఒక అద్భుతమైన పర్యావరణ -- కళా ప్రయోగంగా కీర్తించబడతాయా? ఈ ప్రశ్నలన్నింటికీ కాలం మాత్రమే సమాధానం చెప్పగలదు.

# 'కార్మిక' గుర్తింపును తొలగించొద్దు



'శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనే లేదోయ్..' అని మహాకవి శ్రీశ్రీ రాసినప్పుడు, అది కేవలం ఒక కవితా పంక్తి కాదు. మానవ నాగరికతను నిలబెట్టిన అసలు శక్తి ఎవరిదో ప్రకటించిన చారిత్రక సత్యం. ఈ ప్రపంచంలో రాజభవనాలు నిర్మించిన చేతులు రాజులవి కావు; చెమటతో రాళ్లను కరిగించిన కార్మికులవి. పర్వతాలను చీల్చి రహదారులు వేసింది శ్రమే. నదులపై వంతెనలు కట్టింది శ్రమే. భూమిని దున్ని ధాన్యం పండించింది శ్రమే. కర్మాగారాలను కదిలించి, సంపదను సృష్టించింది శ్రమే.

మనిషి చేతిలోని తొలి రాతి పనిముట్టు నుంచి నేటి కృత్రిమ మేధస్సు యుగం వరకు ప్రతి పురోగతి వెనుక నిలిచింది శ్రమే. అందుకే 'లేబర్' అనే పదం ఒక సాధారణ పరిపాలనా పదం కాదు. అది మానవ నాగరికతకు ప్రాణప్రదమైన చారిత్రక గుర్తింపు. అలాంటి చరిత్ర, పోరాటం, త్యాగాలను మోసుకొచ్చిన 'కార్మిక' అనే పదాన్ని తొలగించి, 'శక్తి' అనే కొత్త పేరును ప్రతిష్ఠించాలనే తెలంగాణ ప్రభుత్వ నిర్ణయం ఇపుడు అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నది. 18, 19వ శతాబ్దాల్లో పారిశ్రామిక విప్లవం ప్రపంచాన్ని మార్చింది. యంత్రాలు పెరిగాయి, పరిశ్రమలు విస్తరించాయి. కానీ అదే సమయంలో కార్మికులపై దోపిడీ కూడా అమానుష స్థాయికి చేరుకున్నది. రోజుకు 14 నుంచి 16 గంటల పని, బాల కార్మిక వ్యవస్థ, కనీస వేతనాల లేమి, సామాజిక భద్రత లేకపోవడం ప్రపంచ కార్మిక వర్గాన్ని తిరుగుబాటుకు నెట్టాయి.

1886 మేలో అమెరికాలోని చికాగో నగరం ప్రపంచ కార్మిక చరిత్రలో అగ్నిగర్భ క్షణంగా నిలిచిపోయింది. 'ఎనిమిది గంటల పని-ఎనిమిది గంటల విశ్రాంతి-ఎనిమిది గంటల మనిషి జీవితం' అనే నినాదంతో లక్షలాది మంది కార్మికులు వీధుల్లోకి వచ్చారు. ఈరోజు మనం పొందుతున్న ఎనిమిది గంటల పని హక్కు, కనీస వేతనాలు, వారాంతపు సెలవులు, సామాజిక భద్రత-ఖశ్రీశ్రీ్ ష్ట్రవంవ ఖతీవ్ ష్ట్రవ టతీబఙం శీట షశీతీనవతీం' ర్‌తీబన్త్రస్త్రశ్రీవం. అందుకే 'లేబర్' అనే పదం ఒక శాఖ పేరు కాదు; అది ఒక చరిత్ర, ఒక స్ఫూర్తి, ఒక వర్గ చైతన్యం.

భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని కూడా కేవలం రాజకీయ నాయకుల చరిత్రగా మాత్రమే చూడలేం. బొంబాయి టెక్స్‌టైల్ కార్మికులు, రైల్వే కార్మికులు, గనుల కార్మికులు, నౌకాశ్రయ కార్మికులు బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని కుదిపేశారు. సమ్మెలు చేశారు. జైలు శిక్షలు అనుభవించారు. ప్రాణత్యాగాలు చేశారు. స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చిన గొప్ప శక్తుల్లో కార్మిక వర్గం ఒకటి. అలాంటి చారిత్రక వారసత్వాన్ని మోస్తున్న 'కార్మిక' అనే పదాన్ని తొలగించడం అంటే చరిత్రను మరచిపోవడమే.

ప్రపంచవ్యాప్తంగా 'లేబర్' అనే పదానికి ప్రత్యేక గౌరవం ఉన్నది. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఏర్పడిన సంస్థ పేరు కూడా భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ 'కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ' అనే పేరునే కొనసాగిస్తున్నది. దేశ రాజ్యాంగం కూడా సామాజిక, ఆర్థిక న్యాయాన్ని లక్ష్యంగా నిర్దేశించింది. కార్మిక సంక్షేమ చట్టాలు, కనీస వేతన చట్టాలు, సామాజిక భద్రతా పథకాలు అన్నీ 'లేబర్' అనే భావన చుట్టూనే రూపుదిద్దుకున్నాయి. అయితే తెలంగాణలో మాత్రమే ఈ చారిత్రక పదాన్ని మార్చాల్సిన అవసరం ఎందుకో?

కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.97, తేదీ 16-06-2026 ద్వారా 'కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ' పేరును పేరుతో 'శక్తి'గా మార్చడం కేవలం నామకరణ సమస్య కాదు. ఇది ఒక భావజాల ప్రశ్న. పదాలు కేవలం పదాలు కావు. అవి చరిత్రను, విలువలను, వర్గ అస్తిత్వాన్ని మోస్తాయి. 'కార్మిక' అనే పదం శ్రమను కేంద్రంగా చూస్తుంది. కానీ 'శక్తి' అనే పదం అస్పష్టమైనది. అది కార్మిక చరిత్రను ప్రతిబింబించదు. కార్మిక హక్కుల పోరాటాలను గుర్తుచేయదు. ప్రపంచ కార్మిక వర్గం సాధించిన చారిత్రక విజయాలను సూచించదు. ఒకవేళ ఎప్పుడైనా వ్యవసాయ శాఖ పేరును మార్చితే? గిరిజన శాఖ పేరును మార్చితే? స్త్రీ సంక్షేమ శాఖ పేరును మార్చితే? ఆ వర్గాల ప్రత్యేక గుర్తింపు ఏమవుతుంది? అలాగే కార్మిక శాఖ అనే చారిత్రక గుర్తింపును ఎందుకు తొలగించాలి?

ప్రతి మే డే రోజున కార్మికులను కొనియాడుతాం. ప్రజాప్రతినిధులు చీపుర్లు పట్టుకొని శ్రమకు గౌరవం ఉందని చెప్తారు. ప్రభుత్వాలు 'శ్రమశక్తి' అవార్డులు ఇస్తాయి. కానీ అదే సమయంలో 'కార్మిక' అనే పదాన్నే తొలగిస్తే అది విరుద్ధ చర్య కాదా? శ్రమను గౌరవించడం అంటే కార్మికుడి చరిత్రను గౌరవించడం. కార్మికుడి గుర్తింపును కాపాడటం. కార్మికుడి పేరును చెరిపేసి శ్రమకు గౌరవం ఇవ్వలేం.


ఈ భూమిపై ప్రతి ఇటుక వెనుక ఒక కూలీ చేతి ముద్ర ఉన్నది. ప్రతి పంట వెనుక రైతు చెమట ఉన్నది. ప్రతి పరిశ్రమ వెనుక కార్మికుడి జీవితం ఉన్నది. కూలీ లేకుండా సంపద లేదు. శ్రమ లేకుండా నాగరికత లేదు. కార్మికుడు లేకుండా అభివృద్ధి లేదు. సామ్రాజ్యాలు కూలిపోయాయి. రాజ్యాలు మారిపోయాయి. అధికారాలు వచ్చాయి, పోయాయి. కానీ ప్రపంచాన్ని నిలబెట్టింది మాత్రం శ్రమే.

శ్రమను మరచిపోయిన సమాజం తన మూలాలను మరచిపోతున్నది. కార్మికుడి గుర్తింపును చెరిపివేసిన సమాజం తన భవిష్యత్తునే చెరిపివేసుకుంటున్నది. 'కార్మిక' అనే పదం కేవలం ఒక పేరు కాదు. అది చికాగో అమరవీరుల రక్తం. అది బొంబాయి కార్మిక సమ్మెల జ్ఞాపకం. అది భారత స్వాతంత్ర్య పోరాటపు నినాదం. అది ప్రపంచ కార్మిక వర్గపు గౌరవ చిహ్నం. అందుకే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.97ను పునఃసమీక్షించాల్సిన అవసరం ఉన్నది. 'కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ' అనే చారిత్రక పేరును యథాతథంగా కొనసాగించాలి. ప్రపంచాన్ని నడిపేది అధికారం కాదు, శ్రమే. చరిత్రను సృష్టించేది రాజులు కాదు, కార్మికులు. శ్రమను గౌరవిద్దాం. కార్మిక చరిత్రను కాపాడుకుందాం. కార్మికుడి గుర్తింపును నిలబెట్టుకుందాం. శ్రమే సృష్టికి మూలం. కార్మికుడే నాగరికతకు నిర్మాత!

## 'కొరియన్ కనకరాజు'కు హాలిడే బూస్ట్.. 9వ రోజూ అదరగొట్టిన వరుణ్ తేజ్ సినిమా!




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కిన హారర్ కామెడీ చిత్రం ' కొరియన్ కనకరాజు' బాక్సాఫీస్ వద్ద అదే జోరును కొనసాగిస్తోంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వచ్చిన హాలిడే అడ్వాంటేజ్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకుంది. హాలిడే కావడంతో థియేటర్లలో ప్రేక్షకుల రద్దీ పెరగడంతో పాటు టికెట్ సేల్స్ కూడా బాగానే పెరిగాయి. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున బుక్‌మైషో, డిస్ట్రిక్ట్ ప్లాట్‌ఫామ్‌లలో కలిపి దాదాపు 56 వేల టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. విడుదలైన తొమ్మిదో రోజున కూడా ఈ స్థాయిలో టికెట్ డిమాండ్ ఉండటం సినిమాకు పాజిటివ్ అంశంగా మారింది. హాలిడే కారణంగా ఫ్యామిలీ ఆడియెన్స్‌తో పాటు యూత్ కూడా థియేటర్లకు రావడంతో 'కొరియన్ కనకరాజు'కు మంచి ఆక్యుపెన్సీ నమోదైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే సినిమాకు వచ్చిన వర్డ్ ఆఫ్ మౌత్ కూడా ప్రేక్షకులను థియేటర్ల వైపు తీసుకువస్తున్నట్లు ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. టికెట్లకు డిమాండ్ పెరగడంతో పలు ప్రాంతాల్లో థియేటర్ యాజమాన్యాలు అదనపు షోలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా హాలిడే రోజున పెరిగిన ఆక్యుపెన్సీని దృష్టిలో పెట్టుకుని మరిన్ని షోలు అందుబాటులోకి తీసుకురావడం సినిమాకు మరో బూస్ట్ ఇచ్చింది. సాధారణ రోజులతో పోలిస్తే స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రేక్షకుల స్పందన మెరుగ్గా ఉండటంతో.. రాబోయే రోజుల్లో కూడా సినిమా బాక్సాఫీస్ వద్ద తన రన్‌ను కొనసాగించే అవకాశం కనిపిస్తోంది. స్వాతంత్ర్య దినోత్సవం తర్వాత వచ్చిన ఆదివారం కూడా 'కొరియన్ కనకరాజు'కు కీలకంగా మారింది. ముఖ్యంగా ఆదివారం సాయంత్రం షోలకు టికెట్లకు మంచి డిమాండ్ కనిపిస్తున్నట్లు సమాచారం. హాలిడే వీకెండ్‌లో వచ్చిన బూస్ట్‌తో ఆదివారం కూడా సినిమా మరో మంచి నంబర్ నమోదు చేసే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సినిమా ఇదే స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుంటే రెండో వీకెండ్‌లోనూ వసూళ్లు నిలకడగా ఉండే అవకాశం ఉంది. వరుణ్ తేజ్ ఈ సినిమాలో ఇప్పటివరకు చేయని తరహాలో హారర్ కామెడీ జానర్‌లో కనిపించారు. మేర్లపాక గాంధీ తనదైన కామెడీ టచ్‌తో పాటు హారర్ ఎలిమెంట్స్‌ను మేళవించి సినిమాను తెరకెక్కించారు. ఈ చిత్రంలో రితికా నాయక్ కథానాయికగా నటించారు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సినిమాను నిర్మించారు. ప్రముఖ సంగీత దర్శకుడు థమన్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. మొత్తానికి తొమ్మిదో రోజుకు చేరుకున్నప్పటికీ 'కనకరాజు'కు టికెట్ డిమాండ్ కొనసాగడం విశేషంగా మారింది. ముఖ్యంగా ఇండిపెండెన్స్ డే హాలిడే సినిమాకు మంచి బూస్ట్ ఇవ్వడంతో.. ఆదివారం కూడా ఇదే జోరు కొనసాగుతుందా, రెండో వీకెండ్‌లో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి నంబర్లు నమోదు చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది.





## బాక్సాఫీస్ వద్ద సూర్య రికార్డుల మోత.. రెండు రోజుల్లోనే రూ.100 కోట్ల క్లబ్‌లో 'విశ్వనాథ్ అండ్ సన్స్'!

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య బాక్సాఫీస్ వద్ద తన సత్తా ఏంటో మరోసారి నిరూపించారు. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన తాజా పాన్ ఇండియా చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్' బాక్సాఫీస్ వద్ద సంచలన వసూళ్లతో దూసుకుపోతోంది. సినిమా విడుదలైన కేవలం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 100 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లను సాధించి అరుదైన రికార్డును సృష్టించింది.వీశీజఱవం ఈ చిత్రంలో సూర్య సరసన మమిత బైజు హీరోయిన్‌గా నటించగా, రాధికా శరత్‌కుమార్, రవీనా టాండన్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన సంగీతం సినిమా విజయానికి ప్రధాన బలంగా నిలిచింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ పతాకాలపై సూర్య సృష్టించిన ఈ సునామీ వసూళ్లతో ట్రేడ్ వర్గాలు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం థియేటర్ల వద్ద 'బ్లాక్‌బస్టర్ విశ్వనాథ్ అండ్ సన్స్' జోరు కొనసాగుతుండటంతో చిత్ర యూనిట్ ఆనందంలో మునిగిపోయింది. త్వరలోనే ఈ సినిమా మరిన్ని రికార్డులను బ్రేక్ చేసే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.ఖ

## రెండు రోజుల్లోనే రూ.80 కోట్లు.. బాక్సాఫీస్ వద్ద దుమ్మురేపుతున్న ఇమ్రాన్ హష్మీ 'ఆవారాపన్ 2'



బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ప్రధాన పాత్రలో నితిన్ కక్కర్ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'ఆవారాపన్ 2' బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. స్వాతంత్ర్య దినోత్సవ వీకెండ్ కానుకగా ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా విడుదలైన రోజు నుంచే బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. ఈ సినిమాతో పోటీగా బరిలోకి దిగిన సినిమాల కంటే ముందు వరుసలో నిలిచి తన జోరును కొనసాగిస్తోంది. మొదటి రోజుతో పోలిస్తే శనివారం ఈ సినిమా కలెక్షన్స్ ఏకంగా 53 శాతానికి పైగా వృద్ధిని నమోదు చేశాయి. తాజాగా రిపోర్ట్స్ ప్రకారం.. దేశవ్యాప్తంగా దాదాపు 10,496 షోలతో 'ఆవారాపన్ 2' రెండవ రోజు రూ. 33.75 కోట్ల నెట్ వసూళ్లను సాధించింది. దీంతో రెండు రోజుల్లో భారతదేశంలో దీని నెట్ కలెక్షన్లు రూ. 55.75 కోట్లకు చేరుకోగా, ఇండియా గ్రాస్ రూ. 66.90 కోట్లుగా నమోదయ్యాయి. కేవలం దేశంలోనే కాకుండా ఓవర్సీస్ మార్కెట్‌లోనూ ఈ చిత్రం సత్తా చాటుతోంది. శనివారం విదేశాల్లో సుమారు రూ. 3.50 కోట్లు రాబట్టగా, మొత్తం ఓవర్సీస్ గ్రాస్ రూ. 6 కోట్లకు చేరింది. దీంతో ఈ సినిమా ప్రపంచవ్యాప్త గ్రాస్ కలెక్షన్స్ సుమారు రూ. 72.90 కోట్లకు చేరుకుని, రూ. 80 కోట్ల మైలురాయికి చేరువయ్యింది. 2007లో వచ్చిన కల్ట్ హిట్ 'ఆవారాపన్' చిత్రానికి ఇది సీక్వెల్‌గా వచ్చింది. మొదటి భాగం మొత్తం వసూలు చేసిన కలెక్షన్ల కంటే, ఈ సీక్వెల్ ఒక్క రోజులోనే దానికంటే సుమారు 27 రెట్లు అధిక వసూళ్లను సాధించి సరికొత్త రికార్డుల వైపు అడుగులు వేస్తోంది. ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీతో పాటు దిశా పటాని, షబానా ఆజ్మీ, సువిందర్ విక్కీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఆదివారం వీకెండ్ ముగిసేసరికి కలెక్షన్స్ మరింత బలపడే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



## 'ఇరుముడి'లోని అయ్యప్ప సాంగ్ చూశారా?

రవితేజ హీరోగా చేస్తున్న లేటెస్ట్ సినిమా 'ఇరుముడి'. అయ్యప్పస్వామి నేపథ్యం కూడా ఇందులో కొంతమేర ఉంది. ఇప్పటికే పాటలు, ట్రైలర్ రిలీజయ్యాయి. ఈ శుక్రవారమే (ఆగస్టు 21) మూవీ థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే తాజాగా హైదరాబాద్‌లో ఈవెంట్ నిర్వహించారు. ఇందులోనే 'మల్లెపూల పల్లకి' అంటూ సాగే అయ్యప్ప పాటని విడుదల చేశారు. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో రవితేజ ఓ మధ్య తరగతి తండ్రిగా నటించాడు. ప్రియా భవానీ శంకర్ ఇతడికి జంటగా కనిపించనుంది. నక్షత్ర అనే బాలనటి, రవితేజ కూతురిగా చేసింది. జీవీ ప్రకాశ్ సంగీతమందించాడు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించింది. గత కొన్నేళ్లుగా హిట్ అనేది లేని రవితేజకు ఇది కమ్ బ్యాక్ అవుతుందని అభిమానులు అనుకుంటున్నారు. మరి ఇదెంత వరకు నెరవేరుస్తుందో చూడాలి?